

# ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

సహాయక చర్యలను తనిఖీ చేసిన కలెక్టర్

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 01, ఆగష్టు 2023 16 పేజీలు




# గడిచిన గండం

- ప్రమాద హెచ్చరికలు ఉపసంహరణ
- యథావిధిగా కొనసాగుతున్న ప్రజా రవాణా
- కొనసాగుతున్న పునరావాస కేంద్రాలు
- విస్తృతంగా చేపట్టిన పారిశుద్ధ్య పనులు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజారోగ్యంపై జిల్లా కలెక్టర్ సమీక్ష
- వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తిన పోతినేని

భద్రాచలం, ప్రభాతవార్త :
గత 20 రోజుల నుండి గోదావరి నది ఉప్పొంగుతూ భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించింది. సోమవారం అర్ధరాత్రి నుండి వరద ఉధృతి క్రమక్రమంగా తగ్గుతూ ప్రమాద హెచ్చరికల స్థాయి నుండి తగ్గి సాధారణ స్థాయికి చేరుకుని రాత్రి 8 గంటలకు 38.8 అడుగుల ఎత్తులో 7,54,542 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో ప్రవహిస్తుంది. దీంతో అధికారులు, గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకుని గండం నుండి బయట పడ్డామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి బేసిన్‌లోని ఉపనదుల్లో వరద ప్రవాహం తగ్గడం భద్రాచలం వద్ద

2లో..



# మున్నేరు వరదకు.. శాశ్వత పరిష్కారం

**రెండు వైపులా ఆర్‌సీసీ కాంక్రీట్ వాల్ నిర్మాణం**
**క్యాబినెట్‌లో ఆమోదం**
**ఫలించిన మంత్రి పువ్వాడ కృషి**

ఖమ్మం, ప్రభాతవార్త
ఖమ్మం మున్నేరు వరదకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది. రెండు వేపులా ఆర్‌సీసీ కాంక్రీట్ వాల్ నిర్మాణం చేపట్టేందుకు క్యాబినెట్‌లో సోమవారం ఆమోదం తెలిపారు. దీంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి ఫలించినట్లు య్యింది. మున్నేరుకు కరకట్ట నిర్మాణం చేపడితే చాలా మంది ఇండ్లు కోల్పోవాల్సి వస్తుందని మంత్రి తెలపడంతో సీఎం కేసీఆర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ప్రవేశ పెట్టిన నిర్ణయాన్ని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం నిర్ణయం పట్ల మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు, ఖమ్మం నగర ప్రజల తరపు న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలి పారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కు మున్నేరు వాగు పొంగి పొర్లడంతో అనే ఇండ్లు నీట మునగడంతో ప్రజలు నిరాశ్రయు లైన విషయం విధితమే. కట్టు బట్టలతో బయటకు వచ్చిన ప్రజలు సర్వం కోల్పోయారు.

16వ పేజీలో...



# రూ.వంద కోట్ల హామీ.. రూ.వెయ్యి కోట్లు ఏవీ..?

కాకమ్మ కబుర్లు...కనికట్టు హామీలు.. కారుపార్టీని ఇరుకున పడేస్తున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో స్వయంగా కేసీఆర్ ఇచ్చిన హామీలకే కాలం చెల్లిపోతున్న నేపథ్యంలో ప్రజల్లో సైతం ఆ స్థాయిలోనే వ్యతిరేకత పెరుగుతూ వస్తోంది. సిఎం హామీలు అటకెక్కుతూ వస్తున్న పరిస్థితి అధికారపార్టీకి తీవ్ర నష్టాన్నే కలిగిస్తోందనే అభిప్రాయాలు బీఆర్ఎస్ శ్రేణుల్లోనే వ్యక్తం అవుతున్నాయి. పార్టీ అధినేత కారణంగానే చెడ్డపేరు వస్తున్న పరిస్థితిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ శ్రేణులు, చేసేది కూడా ఏమీ లేకపోవడంతో భద్రాద్రిలో పార్టీ భవితవ్యం ప్రశ్నార్థకమే అనే అభిప్రాయానికి వచ్చేసి మౌనమే శరణ్యమనే భావనతో ఉన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం,క్రైంబ్యూరో ప్రభాతవార్త:

- వరదలు వచ్చాయి మళ్ళీ...
- అటకెక్కిన కాలనీల కహానీ
- కనికట్టులా కరకట్ట అభివృద్ధి
- ఊరంతా వరద చుట్టేసి...
- ప్రతిఏటా ఇదే పరిస్థితి
- భద్రాచలంకు భరోసా ఏదీ..
- ఇచ్చిన వాగ్దానం మాటేంటి..?
- పట్టణ ప్రజల్లో అసంతృప్తి
- ప్రతిపక్షాల విమర్శల వాగ్దాటి..
- అంతర్మథనంలో కారు పార్టీ
- పట్టణంలో పట్టుకోల్పోయి....
- ప్రజలకు సమాధానం చెప్పలేని దుస్థితి

2లో...

# గ్రామాల్లో పర్యటించిన మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు

16వ పేజీలో...



# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



16వ పేజీలో...

# ఖమ్మం జిల్లాలో 4-చెరువులకు గండ్లు

- మిషన్ కాకతీయ పనులతో పటిష్టంగా చెరువులు
- లోతట్టు ప్రాంతాల్లో గృహాలు నిర్మించుకోరాదు....
- అనుమతులు లేకుండా బఫర్ జోన్‌లో గృహాలు నిర్మిస్తే కఠిన చర్యలు
- విలేకరుల సమావేశంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరింగ్ శకరంనాయక్

9వ పేజీలో...

# గడిచిన గండం

**(మొదటి పేజీ తరువాయి..)**

వరద ఉధృతి తగ్గడంతో జలదిగ్భంధంలో ఉన్న జాతీయ రహదారులన్ని ముంపు నుండి బయట పడ్డాయి. దీనితో జాతీయ రహదారులు, గ్రామాల మధ్య అంతరాష్ట్ర రహదారులపై యధావిధిగా రాకపోకలు కొనసాగుతున్నాయి. గత 4 రోజుల నుండి ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వందలాది వాహనాలు భద్రాచలం వద్ద నిలిచిపోయి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న వాహనదారులు ఒక్కసారిగా సోమవారం ఉదయం నుండి పోలీసు అధికారుల నుండి అనుమతి లభించడంతో వాహనాల రాకపోకలతో రోడ్లన్ని కిక్కిరిసిసాయి.

**-వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజారోగ్యంపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

వరద ప్రభావం తగ్గిన ముంపు ప్రాంతాలలో సాధారణ స్థితికి చేరే వరకు ప్రజలను పునరావాస కేంద్రాల్లోనే కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారుల పనితీరు బేష్ అంటూ అభినందించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు వరద సహాయక చర్యల్లో సమర్ధవంతంగా పనిచేసి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడారని అభినందించారు. వరదలు తగ్గినవి కావున ఇప్పటి నుండి ప్రధానంగా పారిశుధ్యం అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు మురుగు నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి దోమల వ్యాప్తి చెందకుండా ఆయిల్‌బాల్స్, గంబూషియా చేపలు, టెమాఫస్ స్ప్రెయింగ్ చేయాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలిన గ్రామాలలో వైద్య శిభిరాలు నిర్వహించి నియంత్రణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర మందులు నిల్వలు ఉండేటట్లు చూడాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని హాస్టల్, ఆశ్రమ పాఠశాలల్లో వైద్యశిభిరాలు నిర్వహించాలని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా చెరువులు తనిఖీ చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని, చెరువులు అలుగు పోస్తున్నాయని, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 97 రహదారులు మరమ్మత్తులకు గురి కాగా



60 చోట్ల మరమ్మత్తు పనులు పూర్తి చేశామని, 30 చోట్ల తక్షణమే పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఈఈను ఆదేశించారు. 103 ఆవాస కేంద్రాలలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగిందని, 11 చోట్ల పైపులైన్ దెబ్బతిన్నాయని మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు చేపట్టామని తెలిపారు. అప్పటి వరకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖలో 4 వంతెనలు దెబ్బ తిన్నాయని, అందులో రెండు తీవ్రంగా దెబ్బతిని మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు.

**-వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తిన పోతినేని**

పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న నిర్వాసితులను సోమవారం సీపీయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానీ భద్రాచలం సమస్యలపై స్పందించిన దాఖలాలు లేవని అన్నారు. వరద బాధితులకు ఇప్పటి వరకు ఏ విధంగా ఆదుకునేది ప్రకటించకపోవడం ఈ ప్రభుత్వాల పనితీరుకు నిదర్శనమని, తక్షణమే పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రతి కుటుంబానికి రూ.25వేల ఆర్ధిక సహాయం, రెండు మాసాలకు సరిపడా నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గత సంవత్సరం వరదల్లో ఇచ్చిన రూ.1000 కోట్ల హామీని నిలబెట్టుకుని శాశ్వత ప్రాతిపదికన పునరావాస కాలనీని నిర్మించి ముంపు నుండి నిర్వాసితులకు విముక్తి కల్పించాలని, భద్రాద్రికి రక్షణ కవచంగా ఉన్న కరకట్ట ఎత్తు పెంచి భద్రాచలం చుట్టూ పొడిగించి ముంపు నుండి కాపాడాలని, కరకట్ట వద్ద స్లూయిజ్‌లలో శాశ్వతంగా భారీ స్థాయి మోటార్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# 100కోట్ల హామీ...1000కోట్లు ఏవీ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

భద్రాద్రి రాములోరి సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చినమాట తప్పిన వ్యక్తిగా అపవాదు మూటగట్టుకున్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి దక్షిణఅయోధ్యగా పేరున్న భద్రాచలంకు వ్యతిరేకంగానే అధికారపార్టీ అడుగులు పడుతూ వస్తున్నాయి. 9యేళ్ళ క్రితం భద్రాచలం అభివృద్ధికోసం రూ.100కోట్లు కేటాయిస్తామని స్పష్టమైన హామీని ఇచ్చిన కెసిఆర్ ఆదిశగా కనీసం ఒక్క అడుగుకూడా వేయకపోవడం భద్రాద్రి పట్ల ఆయనకున్న వివక్షతను చెప్పకనే చెపుతోంది. హామీ ఇచ్చి వెల్లిన సిఎం ఆ తర్వాత కనీసం భద్రాద్రివైపు కన్నెత్తికూడా చూడకపోవడం అనేక విమర్శలకు కారణం అయింది. భద్రాచలంపై అధికారపార్టీ కనీసం చవతితల్లి ప్రేమను కూడా చూపించలేనంత పాపం ఇక్కడి ప్రజలు ఏంచేసారనే ప్రశ్నలు వ్యక్తమౌతున్నాయి. అసలు రాములలోరికి కెసిఆర్‌కి మధ్యపేచీ ఎక్కడ వచ్చిందనే విషయం అర్ధంకాక భక్తులు తలలు పట్టుకొంటున్నారు. రాముడిపట్ల ఆయన అంతకఠినంగా ఉండటానికి, రామాలయం అభివృద్ధిని పట్టించుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమున్నా భద్రాద్రి ప్రజలదృష్టిలో మాత్రం కెసిఆర్ కావాలనే దక్షిణఅయోధ్యపై వివక్షత చూపుతున్నారనే భావన మాత్రం వచ్చేసింది.

**అధికారపార్టీని ఇరుకున పెట్టిన కెసిఆర్ కనికట్టు హామీలుః**

భస్మాసురహస్తం తరహాలో కెసిఆర్ ఇచ్చిన హామీలు చివరకు అధికారపార్టీకే శఠగోపం పెట్టేలా కనిపిస్తోంది. ఆయన చెప్పిన కనికట్టు మాటలు బిఆర్‌ఎస్‌ను ఇరుకున పడేసాయి. భద్రాచలం అభివృద్ధి కోసం రూ.100కోట్లు ఇచ్చేస్తానంటూ హామీని ఇచ్చేసిన సిఎం ఆదిశగా కనీసం అడుగులు వేయలేదు సరికదా అంతకుమించిన మరోహామీని ఇచ్చేసి భద్రాద్రివాసుల్ని మరోసారి వెర్రోళ్ళను చేసేసారు. గతేడాది వచ్చిన గోదావరి వరదల నేపథ్యంలో భద్రాచలం పట్టణం కరకట్ట కొట్టుకుపోతోందేమో అనేంత వరదలు వచ్చాయి. పట్టణ ప్రజలను భయాకమైన పరిస్థితుల్లోకి నెట్టేసిన అప్పటి పరిణామాలకు తగ్గట్లుగా ప్రభుత్వం ఈసారి వరదప్రభావితప్రాంతాల పునరావాసం, కరకట్ట అభివృద్ధి పేరుతో రూ.1000కోట్లు ఇచ్చేస్తామంటే ఇక్కడి వెర్రిజనాలను మరోసారి నమ్మించే కాకామ్మ కబుర్లు చెప్పేసారు. షరా మూమూలే అన్నట్లుగా రూ.100కోట్లు హామీ తరహాలోనే రూ.1000కోట్ల పరిస్థితి అయింది. ఈ ఏడాది కూడా మళ్ళీ అదేతరహా వరదలు రావడం భద్రాచలం ప్రజలు ఎప్పటిలాగే భయంతో కాలంవెల్లదీయడం జరిగిందికానీ కోట్ల హామీల అమలు మాత్రం ప్రశ్నార్ధకంగానే మిగిలింది.

**వరదొస్తే బిఆర్‌ఎస్‌పై బురదేః**

కెసిఆర్ అమలుచేయలేని, చేయడానికి ఇష్టపడని హామీలు ఇచ్చిన నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గంలో అధికారపార్టీకి ఇబ్బందికరంగానే మారింది. సిఎం ఇచ్చిన హామీలను అమలు చేయించే బలమైన నాయకత్వం అటు జిల్లాలోగానీ ఇటు నియోజకవర్గంస్థాయిలోగానీ లేకపోవడంతో ఇక్కడ బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు అధిష్ఠానందృష్టి సరైనరీతిలో వెళ్ళే పరిస్థితి లేదు. దీంతో కారుపార్టీలో అగమ్యగోచరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా ప్రతిపక్షాల చేతికి అధికారపార్టీ జుట్టును అందించేలా సాక్షాత్తూ ఆపార్టీ సిఎంనే ఇచ్చిన హామీలు కారణంకావడం నిజంగా గులాబీపార్టీకి శాపమనే చెప్పాలి. గోదావరి వరదలు వచ్చిన సమయంలో ఇక్కడి ప్రజలు ఖచ్చితంగా అధికారపార్టీకి వ్యతిరేకంగా శాపనార్ధలుపెట్టేపరిస్థితే ఉంది. దీంతో నియోజకవర్గంలో పార్టీతిరోగమనదిశలోనే ప్రయాణం చేయాల్సివస్తోంది. ముఖ్యంగా భద్రాద్రి పట్టణంలో హామీల అమలు విషయంలో కెసిఆర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో తీవ్రవ్యతిరేకతకు కారణంఅవుతుండగా ఆ అవకాశాన్ని ప్రతిపక్షాలుఅనుకూలంగా మార్చుకునే పనిలో పడ్డాయి.

**ఈ ఒక్కసీటేగా...పోతేపోనీ...**

కోట్లరూపంలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోక ప్రజానిరసనలు నేపథ్యంలో తమ ఓటు బ్యాంకుకు చిల్లుపడే పరిస్థితులు ఉన్నాయనే అభిప్రాయానికి వచ్చేసిన గులాబీ శ్రేణులు ప్రతిపక్షాలకు ప్రజలకు సరైన సమాదానం చెప్పుకోలేక తెగింపుదోరణికి వచ్చేసారు. ఐతే ఏంటి ఈ ఒక్కసీటేగా పోతేపోనీ...మాకు వచ్చే నష్టంఏమీలేదు..ఐనా పొత్తుల్లో భాగంగా ఒకవేళ ఈసీటు మిత్రపక్షానికి వెలితే వాళ్ళబాదలు వాళ్ళే పడతారు....అనే వ్యాఖ్యలతో భద్రాద్రి సీటు తమది కాదనే అభిప్రాయాలను చెప్పకనే చెపుతూ ముందస్తుగానే ఓటమి మంత్రాన్ని జపిస్తున్నారు.

**వరదలు వచ్చినపుడే ఒర్రుతున్నారుః**

అయితే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోని పరిస్థితిపై ప్రతిపక్షాలు సైతం పారదర్శకంగా పనిచేయడంలేదనేది కూడా వాస్తవమే. ఏదో ప్రభుత్వాన్ని విమర్శించాలి అనుకున్నపుడో, వరదలు వచ్చిన సమయంలో మాత్రమే వారంతా గళంఎత్తుతున్న పరిస్థితికూడా విమర్శలకు తావిస్తోంది. హామీల అమలు విషయంలో ప్రభుత్వం భద్రాద్రిపై ఎంతవివక్షత చూపిస్తోందో, వాటి అమలుకోసం బలంగా పోరాడాల్సి ప్రతిపక్షాలుసైతం అంతే నిర్లక్ష్యంగా ఉన్నాయి. కనీసం భద్రాద్రి కరకట్ట అభివృద్ధికి ప్రభుత్వాన్ని కదిలించే దిశగా ఒక్క బలమైన ఉద్యమంకూడా ప్రతిపక్షాలవైపునుండిలేదనేది వాస్తవిక పరిస్థితి. అధికారపక్షం ప్రజల్ని మోసంచేస్తుంటే ప్రతిపక్షాలు వారిని మభ్యపెట్టేదిశగానే పయనిస్తున్నాయి. ఉద్యమపార్టీల్లోని కొందరు బలమైన నేతలు స్వలాభాల రాజకీయాలవైపుకు వెల్లడం, ప్రధానప్రతిపక్షంలోప్రశ్నించే దమ్ములేకపోవడం వంటి పరిణామాలు భద్రాద్రివాసులకు జరుగుతున్న అన్యాయానికి ప్రధానకారణంగా చెప్పుకోవచ్చు. అటు అధికారపక్షమైనా, ఇటు ప్రతిపక్షమైనా మోసంచేద్దాం...మభ్యపెడదాం....అనేప్రధాన ఎజెండాతోనే ఇక్కడ పనిచేస్తున్న పరిస్థితి ప్రజలే గమనించాలి. నోటు దక్కుతోందని ఓటు విలువను దిగజార్చితే ఇలాంటి పరిస్థితే వస్తోందనడానికి భద్రాద్రే సాక్షిగా నిలుస్తోంది. మరి ఎన్నికలు దగ్గర్లోనే ఉన్న నేపథ్యంలో ఈ వ(బు)రదరాజకీయాలద్వారా ఎవరు లబ్దిపొందుతారో, ఎర్రిజనం మళ్ళీఎలామోసపోతారో వేచిచూద్దాం....

# మున్నేరు వరదకు శాశ్వత పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి..)**

కాగా ముంపు ప్రాంతాల్లో పర్యటిం చిన మంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పి ఇచ్చిన హామీని నిలబెట్టు కోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బిజ్జల విశ్వనాథంకు సన్మానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:





ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం గత 6 నెలలుగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి రోజూ పూజ చేస్తున్న సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్ కోశాధికారి బిజ్జల విశ్వనాథంకి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ కెసీజీఎఫ్ కాడవెండి శ్రీనివాస్ అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఆర్య వైశ్యలు పూజా సమయంలో భగవంతుడుని తమ తమ వ్యక్తిగత, కుటుంబ కోర్కెలతో పాటు మన ఆర్యవైశ్య అభివృద్ధిని, ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రాప్తి కోసం కూడా కోరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఓంకార్, క్లబ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ వి.యుగెందర్, సభ్యులు భద్రూ నవీన్, భూమా మధు తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, హాస్టల్స్ రేనోవేషన్ చేయించాలి

**-పీడీఎస్‌యూ జిల్లా కమిటీ వినతి**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, హాస్టల్స్ రేనోవేషన్ చేయించాలని, గురుకులాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏఈఓ అరుణకి సోమవారం పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు హాస్టల్స్ రిపేరింగ్ చేయించాలని అద్దె భవనాలతో నడుపుతున్న గురుకులాలు, హాస్టల్స్ సంత భవనాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ పాల్గొని, మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యను పరిష్కరించని యెల పిడిఎస్యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాగర్, ప్రభు, అర్జున్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనులోనే గుండె పోటుతో రైతు మృతి

**కారేపల్లి, జూలై 31, ప్రభాతవార్త :**
కారేపల్లి నిరుపేద రైతు కుటుంబంలో జరుగుతున్న వరుస సంఘటనలు ఆ కుటుంబానికి మనశాంతి లేకుండా చేయడంతో పాటు స్వల్ప వ్యవధిలోనే ఇంటి యజమాని గుండెపోటుతో మరణించడం 4నెలల క్రితం చీమలపాడులో జరిగిన సిలిండర్ పేలుడు సంఘటనలో పెద్ద కుమారుడు కాలు కోల్పోవడంతో ఆ షాక్ నుండి నుండి తేరుకోక ముందే మరో సంఘటన జరగటం సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండల పరిధిలోని వెంకటయ్యతండా గ్రామానికి చెందిన రైతు ఆందోత్ బన్సిలాల్, వయస్సు 50సంవత్సరాలు తన చేనులో వ్యవసాయ పనులు చేస్తూ సోమవారం హఠాత్తుగా మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కలరు. తనకున్న రెండున్నర ఎకారాల్లో పత్తిసాగు చేసి సోమవారం చేనులో పని చేస్తున్న క్రమంలో ఒకేసారి అస్వస్థతకు గురై





పడిపోయాడు. దీంతో సమీపంలో ఉన్న రైతులు ఏం జరిగిందని చూస్తున్న క్రమంలో అప్పటికే మృతి చెందాడు. ఇటీవల చీమలపాడు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో పెద్ద కుమారుడు రవికుమార్‌కు తీవ్రగాయాల పాలై ఒక కాలు కోల్పోయాడు. ఈ సంఘటనతోనే కుటుంబం మరవక ముందే అనుకోకుండా ఆ కుటుంబ యజమాని ఆకస్మికంగా మృతి చెందడం కుటుంబ సభ్యుల రోధన గ్రామస్తులను కలచివేసింది. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని కుటుంబ సభ/్యలు కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులపై ఎందుకింత కక్ష..?

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి ఆగ్రహం

**తల్లాడ, జులై 31, ప్రభాతవార్త**
గ్రామపంచాయితీ కార్మికులు 26 రోజుల నుండి న్యాయమైన సమస్యల కోసం పోరాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంకు వెళ్ళే రోడ్డు వద్ద పంచాయితీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయితీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తుందని, పంచాయతీ కార్మికులను ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు. అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం 26 రోజులు కావస్తున్నా కనీసం చర్చలు జరపకపోవడం దారుణం అన్నారు. పంచాయితీ కార్మికులకు తమ పార్టీ పూర్తి సంఘీభావం తెలుపుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా చర్చలు





జరిపి, ఆందోళన విరమించేలా చూడాలని లేని పక్షంలో మరిన్ని పోరాటాలకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ఎందుకు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందో అర్థం కావటం లేదని, గ్రామాల్లో కార్మికులు లేకపోవడంతో అధ్వాన్న స్థితిలో ఉన్నాయని పంచాయితీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం బేషరతుగా చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు.

**మట్టా సంఘీబావం...**
పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, నున్నా రామకృష్ణ సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే పంచాయితీ కార్మికులతో చర్చలు జరిపి న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యదర్శి షేక్ లాల్‌మియా, కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాసరావు, కటికి కిరణ్, వడ్డే రామారావు, ఎర్రి కృష్ణారావు, మొక్కా బసవయ్య, ఎండి. మీర్జా మైబు, ఏరువ గోపాలరావు, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తాళ్ళ జోసెఫ్, దొడ్డా శ్రీనివాసరావు, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కారుణ్య మరణం పొందేందుకు అనుమతయినా ఇప్పించండి..

## -లేదంటే ఆత్మహత్యకు అవకాశం కల్పించండి...-వృద్ధ దంపతుల ఆవేదన..

**తల్లాడ, జులై 31, ప్రభాతవార్త**
కారుణ్య మరణం పొందేందుకు అనుమతయినా ఇప్పించండి.. లేదంటే ఆత్మహత్యకు అవకాశం కల్పించండి అని తల్లాడకు చెందిన వృద్ధ జంట తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టగా వారికి కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. తల్లాడకు చెందిన మొక్కా సీతారాములు, అప్పమ్మ అనే వృద్ధ దంపతులకు తల్లాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 70లో ఒక ఎకరం భూమి ఉండగా తమకు పట్టాదార్ పాస్‌పుస్తకం కావాలని రెవెన్యూ అధికారులకు రూ. 30 వేలు లంచం ఇచ్చినా పాస్‌పుస్తకం రాలేదని తాము ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యే, తహశీల్దార్‌కు అనేక సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. తాము వృద్దాప్యంతో బాధపడుతున్నామని తాము





చనిపోయాక పాస్‌పుస్తకం ఇస్తారా అని వారు ప్రశ్నించారు. తమ పేరు మీద ఉన్న పాస్‌పుస్తకాన్ని వేరే వ్యక్తులకు ఇచ్చారని వారు తమ భూమి కావాలంటే రూ. 13 లక్షలు ఇస్తేనే ఇస్తామని ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ఈ సందర్భంగా వారు ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకుని ఆందోళన చేయగా వారికి కాంగ్రెస్ నాయకులు దయానంద్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ధరణిలో పేరు లేకుండా వృద్ధ దంపతులను వేధించటం సరైంది కాదని, తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటామని చెప్పి, వేధింపులకు గురిచేస్తారా అని ప్రశ్నించారు. ఇంకా అనేక గ్రామాల్లో ధరణి సమస్యలున్నాయని, వృద్ధులకు పాస్‌పుస్తకం వచ్చే వరకు తమ మద్ధతు పూర్తిగా ఉంటుందని ఈ సందర్భంగా వారితో కలిసి డిప్యూటి తహశీల్దార్ ఏ. వనజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొక్కా బసవయ్య, వడ్డే రామారావు, తాళ్ళ జోసెఫ్, మీర్జా మైబు, మాగంటి బలరామ్, చారి, నవీన్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్యే రాములునాయక్‌కు హోంగార్డ్‌లు వినతిపత్రం



**వైరా,జులై31,ప్రభాతవార్త:**
వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌ని సోమవారం వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోంగార్డ్‌లు ఆఫీసర్స్ క్రమబద్ధీకరణ సంబంధించి పలువురు హోంగార్డ్‌లు ఎమ్మెల్యే రాములునాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌అలి, బషీర్, శంకర్, గోపి, నంద్రు ప్రకాష్, రమేష్, మల్లికార్జునరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, హోంగార్డ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి యువకుని ఆత్మహత్య

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో ఓ యువకుడు మనస్థాపంతో గుర్తు తెలియని పురుగు మందు తాగి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. బోడు ఎస్సై రంజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బర్లగూడెం గ్రామానికి చెందిన వజ్జ శ్రీను కుమారుడు వజ్జ నవీన్ (15) ప్రతి రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో తల్లిదండ్రులు మందలించడంతో ఇళ్లు విడిచి వెళ్లిపోయి మరుసటి రోజు గుర్తుతెలియని పురుగుమందు తాగి ఇంటికి వచ్చాడు. గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం వైద్యశాలకు తరలించి చికిత్స పొందుతుండగా మృతి చెందాడు. సంఘటనపై బోడు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా పీరిల ఊరేగింపు



**తల్లాడ, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం పీరిల ఊరేగింపు ఘనంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి మండలం ముస్లిం సంఘం చైర్మన్ కమాల్ నాయకత్వం వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## కల్తీ పెట్రోల్‌ను అరికట్టాలి

**మరిపెడ, జూలై31, ప్రభాతవార్త**
కల్తీపెట్రోల్ అమ్మకాలను అరికట్టాలని బిఎస్పి డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీరామ పెట్రోల్‌బంక్‌లో వాహనదారులకు కల్తీ పెట్రోల్ పోయడంతో వాహనదారులు, బిఎస్పి నాయకులు గంటపాటు ధర్నా నిర్వహించారు. ఆర్.ఐ భూక్య నందాకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం విచారణ జరిపి పెట్రోల్‌బంక్‌ను సీల్‌చేశారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు సమగ్ర విచారణ జరిపే వరకు పెట్రోల్‌బంక్‌ను తెరవద్దన్నారు. గతంలో ఎన్నోసార్లు కల్తీ పెట్రోల్ నిర్వాకంపై స్థానిక అధికారులకు అనేకసార్లు పిర్యాదు చేసిన స్పందన కరువైందన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే కల్తీ పెట్రోల్ అమ్మకాలను వ్యాపారులు జోరుగా కొనసాగిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, భద్రయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి రామయ్య సేవలో మాజీ పీసీసీ ఛీఫ్ వీ.హెచ్.రావు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని టీపీసీసీ ఛీఫ్ వీ.హనుమంతరావు సోమవారం దర్శించుకున్నారు. స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్యతో కలిసి భద్రాచలం చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చక స్వాములు సాధర స్వాగతం పలికారు. వీ.హనుమంతరావు శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన అదికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి శ్రీస్వామి వారి కళ్యాణ అక్షతలు వితరణ గావించారు. వీ.హనుమంతరావు వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఐఎన్‌టీయూసీ సెక్రటరి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు సతీష్, చెంచు సుబ్బారావు, తరుణ్‌మిత్ర, సరెళ్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-వర్కిషాపు గ్రామంలో నిర్వహించిన వైద్యశిభిరం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వర్కిషాపు గ్రామంలో వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద నీరు నిల్వ లేకుండా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. వైద్యశిభిరంలో డా.పుల్లారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను అందరూ కట్టుకోవాలని, ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడేను పాటించాలని, ఇంటి వద్ద ఉన్న టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బోండాలు, కూలర్‌లలో నీటిని తొలగించాలని లేని పక్షంలో దోమలు ఆ నీటిలో గుడ్లు పెట్టి దోమలు వృద్ధి చెందుతాయని వాటి వలన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు.ఈ వైద్యశిభిరంలో 25 మందికి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడితులకు రక్తపీతలు సేకరించారు. ఈ సందర్భంగా నీల్వ ఉన్న నీటి గుంటల్లో ఆయిల్‌బాల్స్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది సాగర్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, గంగాధర్, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ఇంతటి వరద ముప్పుకు కారణం బిజేపీనే ..!

**-పోలవరం వల్లనే భద్రాచలంకు ఈ దుస్థితి**

**-ఆ 5 పంచాయతీలను తెలంగాణలో కలపాలి**

**-సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**-నిర్వాసితులందరికి రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలి**

**-వరద సమయంలో నిర్విరామంగా పనిచేసిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు**

**-సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

అతిపెద్ద మండలంగా ఉన్న భద్రాచలం నియోజకవర్గాన్ని పోలవరం ప్రాజెక్టు పేరుతో ముంపు మండలాలను ఆంధ్రలో కలిపి భద్రాచలం ప్రాంతానికి ఇక మరణం శాసనం రాసింది కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వమేనని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విలీన మండలాలను ఆంధ్రాలో కలుపుతూ తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై మొదటి సంతకం చేశారని సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సీపీయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో




పోతినేని మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు వల్లనే భద్రాచలంకు ఈ దుస్థితి ఏర్పడిందని, ఈ ప్రమాదాన్ని సీపీయం 2007లోనే పాలకుల దృష్టికి తీసుకువచ్చి అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఈ సందర్భంగా సీపీయం కార్యకర్తలపై కాల్పులు జరిపి జైళ్లకు పంపి 17 సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిప్పించిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నేడు సీడబ్ల్యూసీ సైతం పోలవరం బ్యాక్ వాటర్ తోటి భద్రాచలంకు ప్రమాదం పొంచి ఉన్నదని ప్రకటించిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా పోలవరం ముంపు అంచనాను నిర్థిష్టంగా వేయాలని కోరారు. ఐదు పంచాయతీలను తెలంగాణ భద్రాచలంలో కలపడం ద్వారానే భద్రాచలంకు భవిష్యత్తు ఉందని, అందుకు కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో చర్చించేందుకు చొరవ చూపాలని, ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని అన్నారు. నిత్యం రాముడి జపం చేసే బిజేపీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి భద్రాచలం ఏపీ ముఖ్యమంత్రితో మాట్లాడి కరకట్ట పొడిగించేందుకు ఉన్న ఆటంకాలను తొలగించి వెంటనే కరకట్ట సమస్య పరిష్కరించాలని కోరారు. భద్రాచలం పట్టణం వరద ముంపుకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన స్లూయిస్‌లు రిపేరు ఏయించి మోటార్లు ఏర్పాటు చేయాలని, తగిన సిబ్బందిని నియమించాలని, ప్రత్యేక యంత్రాలు ఉపయోగించాలని అన్నారు. వరద వచ్చినప్పుడే కాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన రూ.1000 కోట్లు వెంటనే విడుదల చేసి తన మాట నిలబెట్టుకోవాలన్నారు. వరద ముంపుకు గురై పునరావాస కేంద్రాలకు తరలించిన ప్రతి కుటుంబానికి రూ.24వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలని లేకుండా సీపీయం ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని జాగ్రత్తలు తీసుకున్న జిల్లా కలెక్టర్, యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ .. భారీ వర్షాలు, వరదలు కారణంగా రోడ్లు, చెరువులు ధ్వంసం అయ్యాయని వాటిని వెంటనే పునఃరుద్దరించాలని జిల్లాలో రైతాంగం వేసుకున్న పంటలు పూర్తిగా నీట మునిగి పంట నష్టం ఏర్పడిందని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు గత నెల రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరదలు, వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య బృందాలను గ్రామాలకు అందుబాటులో ఉంచాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వరగన సభ్యులు కారం పుల్లయ్య, కే.బ్రహ్మాచారి, ఎం.బీ.నర్సా రెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఏ.సత్యనారాయణ, ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకట్‌రెడ్డి, వై.వెంకట రామారావు, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పరామర్శలు కాదు .. ప్యాకేజీ ఇప్పించండి

**-వరద కష్టాలు పడలేమంటున్న సున్నంబట్టి వాసులు**

**-ప్యాకేజీ ఇస్తే ఊరు వదిలి వెళ్తామంటున్న సున్నంబట్టి గ్రామస్తులు**

**-ప్రతి సంవత్సరం వరదలతో నష్టపోతున్నామంటున్న సున్నంబట్టి గ్రామ ప్రజలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఈ వరద కష్టాలు మాకొద్దు బాబోయ్ ... ప్యాకేజీ ఇస్తే ఊరిని వదిలి వెళ్తామంటూ ఆ గ్రామస్తులు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. దుమ్ముగూడె మండలంలోని అధిక వర్షాలు, గోదావరి వరదలు వస్తే ముందుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు గుర్తుకు వచ్చే గ్రామం సున్నంబట్టి. గోదావరి నదిపరివాహక ప్రాంతం అయిన సున్నంబట్టి ప్రతి సంవత్సరం వర్షాలు, గోదావరి వరదలకు గ్రామాన్ని మొట్టమొదటగా వరద నీరు చుట్టి గ్రామానికి మండల కేంద్రానికి సంబంధాలు



తెగిపోతూ ఉంటాయి. వర్షాకాలం వెళ్ళేంతవరకు గ్రామంలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదలకు సున్నంబట్టి గ్రామం పూర్తిగా నీట మునిగింది. దీంతో ఆరుగాలం కూలీ నాలీ చేసి కష్టపడి సంపాదించుకున్న ఇంటిలోని వస్తువులు నీట మునిగి సర్వం కోల్పోయారు. గ్రామంలోని ప్రజలకు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉంది. గత కొన్ని రోజులుగా గోదావరిలో నీటిమట్టం పెరిగి గ్రామాన్ని వరద చుట్టుముట్టింది. దీంతో అధికారులు, గ్రామంలో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించారు. ప్రతి సంవత్సరం ఈ వరద బాధలను పడలేమంటూ చిన్న పిల్లలు ముసలి వాళ్ళతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభాతవార్తకు తెలిపారు. ప్రభుత్వం తమ గ్రామంలో ఉన్న కుటుంబాలకు ప్యాకేజీని ప్రకటించి సురక్షితమైన ప్రాంతాలకు తరలించి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వారు వేడుకుంటున్నారు.

**-సీతమ్మ ప్రాజెక్టు వలన తీవ్రనష్టం**

దుమ్ముగూడెం మండలం సున్నంబట్టి గ్రామం వద్ద గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు వలన గ్రామంలో వరద ముంపు ఏర్పడే పరిస్థితి ఉందని, కరకట్టలు నిర్మించినా వర్షాలు వల్ల వరద పోటు ఉంటుందని ఈ వర్షాలు, వరదల బాధ పడలేమని, గ్రామస్తులందరికి ప్యాకేజీ ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వేడుకుంటున్నారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు, అధికారుల పరామర్శతోనే సరిపోతుందని గ్రామస్తులకు శాశ్వతమైన పరిష్కారాన్ని ఎవ్వరూ చూపడం లేదని, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి సంవత్సరం కష్టపడి కూలీ, నాలి చేసి సంపాదించుకున్న గృహోపకరణాలు వరదల వల్ల నాశనం అవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సున్నంబట్టి గ్రామస్తులకు ప్రత్యేక ప్యాకేజీ ఇప్పించి సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

గత 26రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నారని వారి డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు సంఘాల జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, బిల్లకంటి సూర్యం, శ్రీధర్, హెచ్.లింగ్యాలు హెచ్చరించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం నుండి ధర్నాచౌక్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గత 26రోజులుగా నిరవదిక సమ్మె కొనసాగిస్తున్నారన్నారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వమే విడుదల చేసిన జీవోనెంబర్ 60ప్రకారం కనీస వేతనంగా రూ.19వేలు ఇవ్వాలని కోరారు. ప్రమాదం వల్ల చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుడికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిపించి సమ్మె విరమణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు సంబందిత సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, ఎస్.కె మదార్, కొత్తపల్లి రవి, యూనియన్ నాయకులు అశోక్, సుధాకర్, లతీఫ్, మజూర్‌అలీ, మధుకర్, జానీ, ఎల్లయ్య, రాజమల్లు, కుమారస్వామి, దాసు, మంగిలాల్, కనకలక్ష్మి, సంధ్యారాణి, కుమ్మరికుంట్ల నాగన్న, దాసరి మల్లేష్, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ప్లాస్టిక్ వాడుతున్న టీస్టాల్ యజయాని

**-ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ భారిన పడుతారని శాస్త్రవేత్తల హెచ్చరిక**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై31,ప్రభాతవార్త*



మహబూబాబాద్ మున్సిపాలిటిలోని స్థానిక నెహ్రూసెంటర్‌లో పద్మ స్వీట్‌హౌజ్ బేకరి ఎదురుగా శ్రీశాంతినాథ్ టీస్టాల్ యజమాని యదేచ్ఛగా ప్లాస్టిక్ కప్పులను వాడుతున్నాడు. సోమవారం ఉదయం కొందరు వ్యక్తులు టీ త్రాగడానికి వచ్చిన సందర్భంలో ప్లాస్టిక్ కప్పులో టీ ఇవ్వగా వారు గాజుగ్లాసులో ఇవ్వాలని కొరగా సదరు యజమాని అలాంటివి మా దగ్గర ఎక్కువగా ఉండవని ప్లాస్టిక్ కప్పులోనే ఇస్తామని మీ ఇష్టం అయితే త్రాగాలని లేకపోతే వెళ్లిపోండని మోహం మీదనె చెప్పాడు. ఇదేంటని ప్రశ్నిస్తే మీరిచ్చే డబ్బులకు గాజుగ్లాసులో ఇవ్వాలా అని అన్నాడు. అంతేగాకుండా నిత్యం మా దగ్గరకు మున్సిపాలిటి వారు కూడా వచ్చి త్రాగుతారని వారే మమ్ముల్ని ప్రశ్నించలేదు మీరు ఎవరు మమ్ములను అనడానికి అని అన్నాడని సదరు వ్యక్తులు ఆరోపించారు. ఇటీవల ఒక అధ్యాయనంలో శాస్త్రవేత్తలు ప్లాస్టిక్‌ను వాడడం వల్ల క్యాన్సర్‌కు గురవుతామని చెప్పాడని వెల్లడించారు. నానా వ్యాదులు వస్తాయని చెప్పారని వారు గుర్తుచేశారు. పద్మ స్వీట్‌హౌజ్ ముందు రోడ్డుపైకి టీస్టాల్ ఉండడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపించారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు శ్రీ శాంతినాథ్ టీ స్టాల్ యజమానిపై సంబందిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

*గార్ల, జులై31 ప్రభాతవార్త:*





విద్య, క్రీడలతో పాటు ప్రతి విద్యార్థి విద్యార్థి దశనుండియే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ విద్యార్థులకు సూచించారు. నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకోవడానికి రాష్ట్రంలో సాధారణంగా నిర్వహించే ఎన్నికల వాతావరణాన్ని పాఠశాల ఆవరణంలో కల్పిస్తు విద్యార్థులకు ఎన్నికలు జరిగే విధానంపై అవగాహన పెంచుకోవడానికి సోమవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆధ్యక్షతన స్కూల్ లీడర్, అసిస్టెంట్ లీడర్ ఎన్నికలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు వ్యక్తిగత క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం, సమాజంపై అవగాహన తదితర అన్నిరంగాల్లో అభ్యున్నతినిసాధించుకోవడానికి నాయకత్వ లక్షణాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఎన్నిక లు, ఎన్నిక విధానం, ఎటువంటి నాయ కుడిని ఎన్నుకుంటే తద్వారా ప్రజలు, సమాజ అభివృద్ధికి ఎంతగా దోహదపడుతాయో విద్యారు ్థలకు అవగాహన ఏర్పడుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండియే విద్యతో పాటు క్రీడలు, క్రమశిక్షణ, తోటి స్నేహితులకు సహాయ సహకారాలను అందించాలనే గొప్ప ఆలోచనలు పెంపొందించుకోవాలని, అప్పుడే భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదుగుతారాని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, మునీర్, శ్రీనివాస్, ఉపేందర్, విజయరాజ్, రామకృష్ణ, భాస్కర్, సంధ్య రహమతున్నిసా, షహనాజ్, సమీనా, శారద, రేణుక. లలిత, రాజేందర్, అస్మజెబినా, నర్సయ్య, కార్తికేయ, విద్యార్థులు, తదితరులున్నారు.

## తెగుళ్ళ నివారణకు చర్యలు తీసుకోవాలి

*గార్ల, జులై31 ప్రభాతవార్త:*

అధిక వర్షాల కారణంగా వరిపంటలకు సోకే తెగుళ్ళ నివారణకు సరియైన చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధి సత్యనారాయణపురం గ్రామంలో పంటపోలాలను మండల విస్థరణ అధికారితో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నాటువేసే ముందు ఆఖరుదుక్కిలో 20కే.జీల జింకుసల్ఫేట్ వేసుకోవాలని, దీనిద్వారా జింకు లోపాన్ని వారించుకోవచ్చుని, తెగుళ్ళు, సూక్ష్మదాతువు లోపాల నివారణకు 19:19:19 లేదా మల్టికే 10గ్రా, జింకుసల్ఫేట్ 2గ్రా.లు 1లీ. నీటిలో కలిపి పిచకారి చేయాలన్నారు. ప్రత్తిలో కలుపు నివారణకు టార్గసూపర్, హిట్‌విడెన్‌ను పిచకారి చేయాలని, వారం వ్యవధిలో మల్టికే, లేదా పాలీఫీడ్ మందును లీటరు నీటికి 10గ్రా.కలిపి పిచకారి చేయాలని, అడుగున ఎకరాకు 25కే.జీల యూరియా,



10కే.జీలపోటాష్‌ను కలిపి చల్లుకోవాలని, సాంకేతిక సూచనలు, సలహాల కోరకు వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విస్థరణ అధికారి రాజశేఖర్, రైతులు, తదితరులున్నారు.




## పోస్ట్‌కార్డ్ కార్యక్రమం విజయవంతం



*మధిర,జూలై31ప్రభాతవార్త*

జర్నలిస్ట్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టియుడబ్ల్యూజె(ఐజెయు) ఇచ్చిన పిలుపులో బాగంగా సోమవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో సిఎం కెసిఆర్‌కు పోస్ట్‌కార్డుల ద్వారా విన్నపాన్ని తెలియచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ జిల్లా గౌరవసభ్యులు నాళ్లవెంకటేశ్వరరావు, సహాయకార్యదర్శి శ్రీరామోజుయోగేష్, తాళ్ళూరిఅప్పారావు, రావిరాలశశికుమార్, నాళ్ళశ్రీనివాస రావు తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి తొలిఅడుగు వేసి ఉద్యమస్ఫూర్తిని రాష్ట్రవ్యాప్తంగా రగిల్చిన ప్రజల ఆకాంక్షల సాధనలో ఉద్యమనేతగా సిఎం కెసిఆర్‌కు అండగా నిలిచామన్నారు. మధిర నియోజకవర్గానికి చెందిన జర్నలిస్ట్‌లకు ప్రభుత్వ సంక్షేమపథకాలు అందనిద్రాక్షగా మారాయన్నారు. ప్రత్యేకరాష్ట్ర కల సాకారం అయిన తరువాత సిఎం కెసిఆర్ జర్నలిస్ట్‌ల కృషిని గుర్తిస్తూ ఇచ్చిన హామీలైన ఇండ్లస్థలాలు, స్వంతింటికల సాకారం నేటివరకు జరగలేదన్నారు. అలాగే హెల్త్‌కార్డులు కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా లేకుండా పోవడం జరుగుతోందన్నారు. ఈనెల 3నుండి జరుగనున్న శాసనసభ సమావేశాల్లోనైనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్ట్‌లందరికి న్యాయం చేసేలా సిఎం స్పందించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాంగంగాధర్, మధు, మువ్వారామకృష్ణ, మల్లిఖార్జున్, శ్రీధర్, అరుణ్, సిహెచ్.నర్సింహారావు, మోహన్‌రావు, పబ్బతిజగదీష్ లతో పాటు పలువురున్నారు.

## 'మాణిక్యం' ను పరామర్శించిన 'లింగాల'



*మధిర,జూలై31ప్రభాతవార్త*

ఇటీవలి కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై చికిత్సపొందుతున్న సిరిపురం గ్రామానికి చెందిన గుజ్జుమాణిక్యం(83)ను సోమవారం జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పరామర్శించారు. ఈమె కుమారుడైన సీనియర్ జర్నలిస్ట్ జివితో పాటు కుటుంబసభ్యులతో మాట్లాడిన ఆయన మాణిక్యం ఆరోగ్యపరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన నాయకులు చావావేణుబాబు, నరేంద్ర, మాజీ ఎఎంసిఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావు తదితరులున్నారు. మాణిక్యం ఆరోగ్యపరిస్థితిపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు వేమిరెడ్డిలక్ష్మారెడ్డి, నంద్రువిజయరావులు అడిగి తెలుసుకున్నారు.

## విద్యాశాఖ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలి

*గార్ల, జులై31 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రభుత్వ, కెజిబివి, మోడల్ స్కూల్ లలో జిల్లా విద్యాశాఖాధికారి అనుమతి లేకుండా విద్యాసంఘాలు, మీడియా,లకు అనుమతి ఇవ్వరాదని రాష్ట్ర విదాశాఖ డైరక్టర్ దేవసేనా ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని పిడిఎస్‌యు మండలకార్యదర్శి మునగాల మహేష్ డిమాండ్ చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తు న్నా ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో పుస్తకాలు, యూని ఫాం అందక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్‌పోస్టులను భర్తిచేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.




## మణిపూర్ హింసకు కేంద్రానిక బాధ్యత

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, జూలై 31 - ప్రభాతవార్త:*



మణిపూర్‌లో జరుగుతున్న హింసకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మణిపూర్‌లో గత 90 రోజులుగా అడ్డు అదుపు లేకుండా జాతుల హింస పరాకాష్టకు చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో భాగంగా గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడి దారుణంగా హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించడంతో పాటు ఆ రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి శాంతియుత, సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గంధం మల్లికార్జున్ రావు, సాయి, మాలోత్ వీరు నాయక్, ప్రసాద్, తాడూరి అరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 31 - ప్రభాతవార్త:*



మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేశారు. పట్టణంలో హరితహారంలో భాగంగా మొక్కల రవాణా కోసం వాహనాలు, వర్కర్లు, ట్రాక్టర్లు, జేసీబీలు తదితర వాటిని ఎంగేజ్ చేయడం కోసం రూ.25.98 లక్షలు, కిన్నెరసాని మంచినీటి సరఫరా నిర్వహణలో భాగంగా ఆలం, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు, మెటీరియల్ కోసం రూ.14 లక్షలు, పారిశుధ్య పనులకు ఆటంకం కలగకుండా వాహనాలు మెయింటినెన్స్, రిపేర్ల కోసం రూ.5 లక్షలు, ప్రస్తుత తుఫాన్ వల్ల తీవ్ర వర్షాల కారణంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రూ.5 లక్షలు, పారిశుధ్య పనులు చేపట్టేందుకు దోమల నివారణ కోసం ఫాగింగ్‌యంత్రాల కొనుగోలు, పాత యంత్రాల మరమ్మతుల కోసం రూ.2 లక్షలు దోమల పిచికారి యంత్రాల కోసం రూ.1 లక్ష తదితర పనులకు సంబంధించి ప్రతిపాదించగా కౌన్సిల్ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, డీవై ఈఈ కే.రవికుమార్, టీపీవో ప్రభాకర్, మున్సిపల్ ఏఈ సాహితి, రాము, అశోక్ చౌహాన్, చంద్రయ్యలు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికులను గోసపెడుతున్న ప్రభుత్వం

**- వెంటనే వారిని పర్మినెంట్ చేయాలి**

*కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త:*




తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే స్పందించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని, వారి శ్రమను దోచుకుంటూ గోసపెడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉద్దేశించి మాట్లాడారు. వేతనాలు పెంచుతూ జారీ చేసిన జీవో నంబర్ 60ని ఎందుకు అమలు చేయరో సమాధానం చెప్పాలని, ఈ జీవో ప్రభుత్వం జారీ చేసింది కాదా అని ప్రశ్నించారు. కార్మికులను ఇబ్బంది పెట్టే విధంగా, వారి శ్రమను దోచుకునే విధంగా జారీ చేసిన అడ్డగోలు చట్టాలను అమలు చేస్తున్న ప్రభుత్వం వేతన పెంపు జీవోలను ఎందుకు అమలు చేయరో చెప్పాలన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, కెచ్చల రంగయ్య, అవునూరి మదు, గుత్తుల సత్యనారాయణ, ఏజే రమేష్, విశ్వనాథం, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, వీరన్న, యాకూబ్ షావలి, సారంగపాణి, యాకూబ్ షావలి, అమర్‌నాథ్‌లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

*పాల్వంచ, జూలై 31 - ప్రభాతవార్త:*



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ స్వామిని గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. పలు వార్డుల్లో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, ఎన్నో ఏండ్లుగా సరైన డంపింగ్ యార్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్యాలకు హానికరంగా మారిన మోనోకార్పస్ మ ఒక్కలను సత్వరమే తొలగించాలని, పాల్వంచ బస్టాండ్ ఏరియాలో నీటి నిల్వ లేకుండా చూడాలని అన్నారు. రమేష్ రాథోడ్, దాసరి కిరణ్‌కుమార్, వీరు నాయక్, ధరావత్ దుర్గా ప్రసాద్, ప్రవీణ్, మంగీలాల్, అనీల్, రాజే, భరత్, రాంమూర్తి, వీరు, నరేష్, కిరణ్, చందు, వేణు, శ్రీను, దేవరాజ్, సురేష్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## చెక్‌డ్యాంను పరిశీలించిన జనసేన

*పాల్వంచ, జూలై 31 - ప్రభాతవార్త:*



వరదకి కొట్టుకుపోయిన పాల్వంచ మంలంలోని నాగారం చెక్‌డానయంను జనసేన నియోజకవర్గ ఇంచార్జి వేములకార్తీక్ పరిశీలించారు. నాసిరకంగా డ్యాంలు కట్టడంతో దళారులు, కాంట్రాక్టర్లు బాగుపడ్డారని, తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని, రూ.13 కోట్ల వ్యయంతో సంవత్సరం క్రితమే నిర్మించిన డ్యాం ఎలా కొట్టుకుపోతుందని ప్రశ్నించారు. వెంటనే రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

## బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణాలను మంజూరు చేయాలి

*కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త:*

బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణాలను మంజూరు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజు అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలోని జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. రుణ లక్ష్యాలను సాధించాలని చెపానపరు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం రామిరెడ్డి, నాబార్డు డీడీఎం సుజిత్, బ్యాంకుల

## పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**- ఎమ్మార్పీఎస్‌జిల్లా కోకన్వీనర్ బొట్ల మహేష్**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 31 ప్రభాతవార్త :*

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకోసం ఆగస్టు రెండవ వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడం కోసం సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కోకన్వీనర్ గోవింద్ ఇసాక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలను సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కోకన్వీనర్ బొట్ల మహేష్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే మాదిగల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశాల్లోనే వర్గీకరణ చేపట్టకుంటే మాదిగల విశ్వరూప మహాసభ పేరుతో పలు రాష్ట్రాల నుంచి మాదిగలంతా ఏకమై కేంద్ర ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధమని హెచ్చరించారు. ఆగస్టు రెండో వారంలోజరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయడం కోసం ఆగస్టు 6న నియోజకవర్గ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి మాదిగలంతా ఏకమై నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు మంద శ్రీనివాస్, నలిమెల నాగరాజు, రడపాక ఆదాము, గుర్రం అశోక్, గుర్రం నవీన్, గాదె రామచందర్, మేడ యాకస్వామి, గోవింద్, ఆంజనేయులు, మారపాక ప్రశాంత్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవలు మరింత విస్తరించాలి

*పాలకుర్తి, జూలై 31 ప్రభాతవార్త :*

లయన్స్‌క్లబ్ సేవలను మరింత విస్తరించాలని లయన్స్‌క్లబ్ పూర్వ గవర్నర్ కన్నాపరశురాములు అన్నారు. ఆదివారం రాత్రి మండలకేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్నాయని అన్నారు. సేవాభావం గల దాతలు ముందుకు రావాలని లయనిజంలో చేరాలని కోరారు. అనంతరం నూతన లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి సేవాభారతి మహిళా క్లబ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా సోమేశ్వర రావు, యాకన్న, కోశాధికారి సంతోష్ ప్రమాణస్వీకారం చేశారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు పోకల చందర్, లక్ష్మీనరసింహారావు, గోపాలరావు, ప్రసాద్‌రావు, జీవన్ అభిజిత్, జయశ్రీ, హరికిషన్‌రెడ్డి, శారద, రాజశేఖర్‌రెడ్డి, పద్మజరావు, రాఘవరావు, డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, రాపాక విజయన, రవీందరన, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,రమేష్, జైపాల్‌రావు, రమేష్, చంద్రశేఖర్, చిదురాల మహేందర్, పుల్లయ్య, యాకాంతరావు, అశోక్‌రెడ్డి, పోగు శ్రీనివాస్, యాకయ్య, అబ్బాస్ అలీ, ఉప్పలయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మీటింగుల పేరుతో ఏజెన్సీ ప్రాంత ఆదివాసులను పీడిస్తున్న మావోయిస్టులు

**- ఓఎస్డీ సాయి మనోహర్**

*కొత్తగూడెం క్రైం, జూలై 31 - ప్రభాతవార్త:*



నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ అమరవీరుల వారోత్సవాల పేరుతో తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రాల గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను మీటింగుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఓఎస్డీ సాయి మనోహర్ అన్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ సరిహద్దు ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల పేరుతో మీటింగ్‌లు నిర్వహిస్తూ ఆ మీటింగ్‌లకు హాజరుకావాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. ప్రజలు ఎవరు భయపడవద్దని, మీకు అండగా మేమున్నామని అన్నారు. పార్టీ ఫండ్‌గా ఒక్కో ఇంటి నుంచి రూ.200 తీసుకొని రావాలని ఆదేశించి ఇబ్బందులు పెడుతున్నారని, ఆదరణను కోల్పోయిన మావోయిస్టు పార్టీ చివరకు ఆదివాసీలను బెదిరిస్తూ పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యే విధంగా ఆదివాసీ వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని అన్నారు. ఒకవైపు భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల ఆదివాసీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పార్టీ ఫండ్ పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ ఆదివాసీలను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మావోయిస్టు పార్టీ ఆదివాసీల పట్ల ఎటువంటి దాడులకు పాల్పడకుండా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఎవరూ ఈ మీటింగ్‌లకు వెళ్లరాదని, మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు.




## చంద్రుగొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రవి

*చంద్రుగొండ, జూలై 31 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ నూతన ఎస్సైగా మాదినేని రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా ఉన్న విజయలక్ష్మీ ఇల్లెందుకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో రవి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. మండలంలోని ప్రజలు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు శాంతి భద్రతలు నడుమ పోలీసుకు సహకరించాలని తెలిపారు.

## మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

*జూలూరుపాడు, జూలై 31 - ప్రభాతవార్త:*



ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు జరిగే సంఘర్షణ సైకిల్ యాత్ర సోమవారం జూలూరుపాడు చేరుకుంది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం మాట్లాడుతూ... జూలూరుపాడు మండల కేంద్రంలో తక్షణమే ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని అనానరు. పేద విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలకు వెళ్లాలంటే 25 కిలో మీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని, స్థానిక ఎమ్మెల్యేకు గతంలో వినతి పత్రం అందజేశామని, అయినా ఏం జరగలేదని, వెంటనే ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. వల్లమల చంద్రరావు, బానోత్ మధు, గార్లపాటి వెంకటి, చీమలపాడు బిక్షం, బొల్లి లక్ష్మయ్య, అభిమిత్ర, గోపి, నాగకృష్ణ, వెంకటేష్, రాం చరణ్, ప్రవీన్, పవన్, అనీల్, గణేష్‌లు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లలను చేరదీసిన పోలీసులు

*జూలూరుపాడు, జూలై 31 - ప్రభాతవార్త:*



తప్పిపోయిన పిల్లలను జూలూరుపాడు పోలీసులు గుర్తించి కొత్తగూడెం త్రీటౌన్‌కు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం... సోమవారం ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న రవి కానిస్టేబుల్‌కు ఇద్దరు పిల్లలు తారసపడ్డారు. వారిని చేరదీసిన కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం బ్రహ్మంగుడి ఏరియాకు చెందిన ఆరు, ఏడు తరగతులు చదువుతున్న రాజేష్, నవీన్‌లు ఖమ్మం హాస్టల్‌లో ఉంటూ చదువుతున్నారు. అక్కడ నుంచి తప్పించుకొని వచ్చి ఇక్కడ చదువుతున్నారు. వారిని పోలీసులు గుర్తించి త్రీటౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల కృషి పట్ల ప్రజలు శభాష్ అని పలువురు కొనియాడారు.

## సింగరేణిలో ఏడాదిపాటు కాంట్రాక్టు పద్ధతిలో జనరల్ మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్ల నియామకం

**- ఇంటర్వ్యూలు నిర్వహించిన డైరెక్టర్ (పా) బలరాం**

*కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ పరిధిలోని వివిధ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న 30 మంది జనరల్ మెడికల్ కన్సల్టెంట్ వైద్యుల పోస్టులను ఏడాది పాటు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు సోమవారం హెడ్డాఫీస్‌లోని తన ఛాంబర్‌లో డైరెక్టర్ (పా) బలరాం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 84 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు, ఎల్లప్పుడు వైద్యులు అందుబాటులో ఉండేలా చూసేందుకు వీలుగా ఏడాది పాటు కాంట్రాక్టు పద్ధతిలో జనరల్ మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్లను నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూల్లో జీఎం పర్సనల్ బసవయ్య, సీఎంవో వెంకటేశ్వరరావు, డీజీఎం పర్సనల్ వేణుగోపాల్‌రావులు పాల్గొన్నారు.

## సన్యాసిబస్తీలో అన్నదానం

*కొత్తగూడెం టౌన్, జూలై 31 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు సన్యాసిబస్తీలో మొహరం పర్వదినం సందర్భంగా డాక్టర్ జీఎస్ ట్రస్టు చైర్మన్ గడల శ్రీనివాసరావు పిలుపు మేరకు జీఎస్ఆర్ ట్రస్టు యువసేన ఆధ్వర్యంలో 400 మంది బస్తీ వాసులకు అన్నదానం చేశారు. యువసేన సభ్యులు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కనుబట్ల శ్రీను, వినీష్ రాజు, మోదుగు జోగారావు, మిట్టపల్లి కిరణ్, పూదరి శ్యాంకుమార్, ఉజీర్‌రావు, ఆరెల్లి శ్రీనివాస్, సందెబోయిన సంపత్, ప్రమోద్, హరీష్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎంపికలు వాయిదా

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 31 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర క్రీడల పాఠశాలలో 4వ, 5వ తరగతిలో ప్రవేశాల కోసం జరగాల్సిన రాష్ట్రస్థాయి ఎంపికలు వాయిదా పడినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 3వ తేదీన జరగాల్సిన ఎంపికలు వర్షం కారణంగా వాయిదా పడిందని, మరలా 10వ తేదీన జరుగుతాయని, 9వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో రిపోర్టు చేయాలని చెప్పారు.

## హత్యకేసులో ఇద్దరికి జీవితఖైదు

*కొత్తగూడెం లీగల్, జూలై 31 - ప్రభాతవార్త:*

హత్యకేసులో ఇద్దరికి జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ మండలం రేపల్లెవాడ ఎస్సీ కాలనీకి చెందిన బింగి పార్వతి తన భర్త శ్రీనును అదే గ్రామానికి చెందిన తన అన్నయ్య బింగి కోటేష్, బింగి సావిత్రి, బింగి భద్రంలు 13.6.2013న రాత్రి పది గంటలకు ఒంటరిగా ఉందని చూసి వారి ఇంటికి వెళ్లి దారి విషయంలో తన భర్త శ్రీనుతో గొడవపడి కర్రలు, చేతులతో కొట్టారని భర్తకు తల పగిలి రక్తగాయమైందని మహంకాళి అచ్యుత్ తాను ఫోన్ చేసి చెప్పగా తన భర్త తల పగిలి రక్తగాయం ఐందని బలమైన దెబ్బలు తగిలాయి. బింగి వెంకటేశ్వర్లు కర్రతో తలపై బింగి కోటేష్ కర్రతో ఛాతిపై కొట్టారని బింగి సావిత్రి, బింగి భద్రంలు చేతులతో కొట్టారని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి నుంచి కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు చెప్పారు. పరిస్థితి విషమించి మార్గమధ్యలో చనిపోయాడు. అప్పటి ఎస్సై సత్యనారాయణ 14.6.2016న ఫిర్యాదు చేయగా అయన కేసు నమోదు చేసి దర్యాప్తులో అప్పటి సీఐ షుకూర్ దర్యాప్తు అనంతరం నలుగురిపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరం బింగి వెంకటేశ్వర్లు, కోటేష్‌లపై నేరం రుజువైందని భావించి ఇద్దరికి జీవితఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు.

## పదవీ విరమణ పొందిన వారికి సన్మానం

*కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త:*



సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం పదవీ విరమణ పొందుతున్న జీఎంలను సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం, డైరెక్టర్ (ఓపీ) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. జీఎం ఈఅండ్‌ఎం ఎల్‌వీ గణపతిరావు, జీఎం స్వామినాయుడు, జీఎం సూర్యకుమార్‌లను సన్మానించి శాలువ కప్పి సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. జీఎం (సీపీపీ) జక్కం రమేష్, జీఎం సేఫ్టీ గురవయ్య, జీఎం పర్చేస్ సుబ్బారావు, జీఎం సర్వే రవి, జీఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వరరావు, జీఎం ఈఅండ్‌ఎం టెక్నికల్ సర్వీస్ రామచంద్రమూర్తి, జీఎం రవికుమార్, జీఎం కో ఆర్డినేషన్ బి.శ్రీనివాసరావు, జీఎం ఎఫ్అండ్ఏ సుబ్బారావు, జీఎం ఐఏ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిని కిడ్నాప్ చేసి హత్య చేయడం దారుణం

*కొత్తగూడెం లీగల్, జూలై 31 - ప్రభాతవార్త:*

బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది రాయసం ఆదిశేషు విఠల్‌బాబును కిడ్నాప్ చేసి హత్య చేయడం దారుణమని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపింది. ప్రకాశం జిల్లా అద్దంకి సివిల్ కోర్టులో కేసు చూసుకొని బయటకు వచ్చిన న్యాయవాదిని గుర్తు తెలియని వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారని, పోలీసులు వెంబడిస్తున్న తరుణంలో కారును మార్చి మరో కారులో తీసుకెళ్లి చంపి శవాన్ని పూడ్చిపెట్టడం చాలా దారుణమని విమర్శించారు. న్యాయవాది మరణం పట్ల సంతాపం తెలిపారు. బార్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, దుండ్ర రమేష్, రావిలాల రామారావు,కాసాని రమేష్, సంతోష్‌లాల్ సాహు, మనోరమలు ఉన్నారు.

# కంప్యూటర్ విద్యలో రాణిస్తున్న గిరిపుత్రులు

ఆశ్రమ పాఠశాలల్లో కోడింగ్ తరగతులు
చిన్న తరగతులనుండే కంప్యూటరీకరణపై అవగాహన కలిగిస్తున్న అమేజాన్
విజేతలకు ధృవ పత్రాలు - ప్రోత్సాహక బహుమతులు
ప్రతి పాఠశాలకు మంజూరుచేయాలని కోరుతున్న ఉపాధ్యాయులు





**దమ్మపేటరూరల్, జులై 31 ప్రభాతవార్త :**

గిరిపుత్రులు ఆటలలోనే కాకుండా ఉన్నత స్థాయి విద్యల్లో కూడా రాణించగలరనే నమ్మకాన్ని చిన్న తరగతులనుండే అలవర్చుకోవడం కోసం ప్రసిద్ధిగాంచిన అమేజాన్ సంస్థ నూతన విద్యాశకానకి నాంది పలికింది. ఆలోచన రాగానే ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ (ఇఐ) అనే ఎడ్‌టెక్ సంస్థ తో సత్సంబంధాలను ఏర్పర్చుకొని, తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ ల మద్దతుతో గ్రామీణ మారుమూల గిరిజన పల్లె గ్రామాలలో ఉన్న గిరిజనులకు చిన్న తరగతులనుండే కంప్యూటరీకరణ విద్యను అభ్యసించే విధంగా సన్నాహాలు చేశారు. గత రెండు సంవత్సరాలుగా వివిద రాష్ట్రాలలో, జిల్లాల్లో ఈ విధానాన్ని ముందుగా తొలిప్రయత్నం చేసింది. ప్రయోగం సఫలీకృతం కావడంతో గత సంవత్సరం నుండి ఏజెన్సీ జిల్లాల్లో కూడా గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని నిశ్చయించుకుంది. ఈ నేపథ్యంలో మండలంలోని పెద్దగొల్ల గూడెం, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు కంప్యూటర్ విద్యను అవలీలలుగా అభ్యసిస్తున్నారు. ఉన్నత స్థాయిలో మార్కులు పొందుతున్నారు. ఇదే విషయమై రాష్ట్ర రాజదానిలో ఈనెలలో జరిగిన అమేజాన్ ఫ్యూచర్ ఇంజినీర్ కార్నివాల్ కోడింగ్, సాంకేతిక విద్య కార్యక్రమాన్ని నిర్వహించింది. అమేజాన్ ఫ్యూచర్ ఇంజనీర్స్ (ఎఎఫ్ఇ) ప్రోగ్రామ్ ద్వారా 1.2 మిలియన్ల కంటే పైగా విద్యార్థులు కోడింగ్ అభ్యసించడంలో ఆసక్తి కనబరుస్తున్నట్లు సర్వేల ద్వారా వెల్లడైనట్లు నిర్వాహకులు తెలిపారు.

**ముఖ్య ఉద్దేశ్యం :**

కంప్యూటర్ విద్య అనేది కార్పోరేట్ విద్యాసంస్థలలోనే కేంద్రీకృతమైందని, దానిని భవిష్యత్ తరాలలో మారుమూల గిరిజనులకు కూడా ఉచితంగా అందజేయాలనే ఏకైక లక్ష్యంతో అమేజాన్ ఈ విద్యావ్యవపస్థకు శ్రీకారం చుట్టారు. చిన్న తరగతులనుండే మాథ్స్, ఇంగ్లీష్, తెలుగు మరియు కంప్యూటర్ కోడింగ్ భాషలను అవలీలగా నేర్చుకోవడానికి గిరిజన విద్యార్థులకు అర్థమయ్యే విజువల్ తరగతులను కంప్యూటర్‌లలో పొందుపరిచారు. దీనిద్వారా చిన్నవయస్సున్న గిరిజన విద్యార్థులు విద్యపైన ఆసక్తి కనబరిచేలా కంప్యూటర్ విద్యవైపు పరుగులు తీస్తున్నారు. ప్రతి తరగతికి వారి వారి పరిజ్ఞానానికి తగిన రీతిలో మాటల ద్వారా ప్రశ్నలు , పాఠ్యాంశాలు, దానిలో ఉన్న భావాలను తెలియజేస్తుంది. వాటిని చదవడం రాని విధ్యార్థులు వినడం వలన చక్కని సమాదానాలు వెంటనే కంప్యూటర్ లో క్లిక్ చేయవచ్చు. అది తప్పు సమాధానమైతే వెంటనే సరైన జవాబుకూడా విద్యార్థులకు మాటల ద్వారా తెలియజేస్తుంది. ఈ విధంగా లెక్కలు, ఇంగ్లీష్, సబ్జెక్టులలో గణనీయమైన విద్యను గిరిజన విద్యార్థులు నేర్చుకుంటూ ఆసక్తి కనబరు స్తున్నారు. మండల స్థాయిలో అమలులో ఉన్న పాఠశాలల్లో పట్టణానికి చెందిన గంగాధర భావన (ఐసిటి) ప్రతిరోజు పాఠశాల పనిదినాలలో కంప్యూటర్ కోడింగ్ విదానాన్ని విద్యార్థులకు అవగాహన చేసుకునేలా తరగతులు నిర్వహిస్తున్నారు.

**ధృవపత్రాలు అందిస్తున్న ఏటిడబ్ల్యువో :**

కంప్యూటర్ విద్యపై అసక్తి కనబరిచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా అమేజాన్ ద్వారా ప్రత్యేక ధృవపత్రాలను అందిస్తారు. వాటిని పాఠశాల పనిదినాలలో ముక్యమైన రోజున సహాయక గిరిజన సంక్షేమ అధికారి ద్వారా లేదా ఇతర పెద్దల ద్వారా గిరిజన విద్యార్థులకు అందిస్తారు. గత సంవత్సరానికి పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు బారీగా ధృవపత్రాలను అందుకున్నారు.

**విద్యార్థులకు బహుమతులు :**

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్యాబ్స్, హెడ్ ఫోన్స్, ఇతర విదాలుగా బహుమతులు అమేజాన్ అందిస్తుంది. అంతేగాక ఏ పాఠశాలలోనైతే అత్యధికంగా ర్యాంకింగ్ సాధి స్తారో అట్టి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు సన్మానాలు, పాఠశాలకు ప్రత్యేకఅవార్డులు అందిస్తారు.

**భద్రమ్మ ,ప్రధాన ఉపాధ్యాయులు ,చీపురుగూడెం**



'మా పాఠశాలలో పిఎన్‌జి ప్రోగ్రామ్ ద్వారా కంప్యూటర్ విద్యను విద్యార్థులు నేర్చుకుంటున్నారు. తరగతి గదిలో చెప్పిన పాఠాలలో కంటే నేరుగా కంప్యూటర్ ద్వారా విని , విజువల్స్ చూస్తూ నేర్చుకుంటున్న పాఠ్యాంశాల ద్వారా అత్యధికంగా ప్రతిభను చూపుతున్నారు. ముఖ్యంగా లెక్కల సబ్జెక్టులో అవలీలగా ప్రాబ్లమ్స్‌ను రికవరి చేస్తున్నారు. కంప్యూటర్ విద్య గిరిజన విద్యార్థులకు ఎంతగానో సహకరిస్తుంది. "

**విజయలక్ష్మి ,ప్రధాన ఉపాధ్యాయులు, పెద్దగొల్లగూడెం**



'గిరిజన విద్యా ర్థులు కంప్యూ టర్ పై చిన్న వయ స్సు నుండే అవగాహన పెంచు కుంటు న్నారు. దీని కోసం ఐటిడిఏ శాఖ వారు కూడా ఇంటర్నెట్ కోసం అవసరమైన నిధు లను మంజూరు చేస్తూ ప్రోత్సాహమిస్తు న్నారు. కంప్యూటర్ ల్యాబ్‌లకు ప్రత్యేక వసతి ఏర్పాట్లు, ఇతరత్రా సౌకర్యాలను కల్పిస్తున్నారు. చిన్న తరగతులనుండి ఉత్తమ ప్రతిభావంతులుగా గిరిజన విద్యార్థులు రాణిస్తున్నారు. కంప్యూటర్ కోడింగ్ అనేది భవిష్యత్‌లో ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.



## తాడు బొంగరం లేని బెలూన్ రాష్ట్ర సమితి

- ఎప్పుడు పగులుద్దో తెలియదు...
- వరద రాజకీయాలు బీజేపీకి అవసరం లేదు
- ముందసునత చర్యల్లో కేసీఆర్ ప్రభుత్వం విఫలం
- తమిళనాడు బీజేపీ, గోవా ఇంచార్జి పొంగులేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగాకిరణ్

**చుంచుపల్లి, జూలై 31 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టానని చెప్పుకుంటున్న కేసీఆర్ తెలంగాణ పదాన్ని ఉచ్చరించేందుకు ఇష్టపడటం లేదని ఆయన పార్టీ ముందున్న తెలంగాణ పదాన్ని తొలగించి తాడు బొంగరం లేకుండా తిరుగుతున్నాడని ఆయన పార్టీ ఇప్పుడు బెలూన్ రాష్ట్ర సమితి అని అది ఎప్పుడు పగులుతుందో తెలియదని తమిళనాడు, గోవాల బీజేపీ ఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు భద్రాచలం తదితర ప్రాంతాల్లో నీట మునిగిన కాలనీలను సందర్శించడంతో పాటు బాధజతులను పరామర్శించిన అనంతరం కొత్తగూడెం చేరుకున్న ఆయన విద్యానగర్ కాలనీలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా కిరణ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. భద్రాచలం కరకట్ట పటిష్ట పర్చాలని, బూర్గంపాడు వైపు కూడా కరకట్ట నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలు సైతం అదే కోరుకుంటున్నారని దిశగా కేసీఆర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరకట్టల నిర్మాణాల వల్ల అనేక ప్రాంతాలు ముంపునకు గురికాకుండా ఉంటాయని సూచించారు. వర్షాల వల్ల ఒకవైపు ఊర్లు కొట్టుకుపోయి ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతుంటే కేసీఆర్ మాత్రం ఫామ్ హౌస్‌లో కూర్చుని చోద్యం చూస్తున్నాడని తెలంగాణ ప్రజల ప్రాణాలకంటే కేసీఆర్‌కు లెక్క లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలు ముందు నుంచే అధికారులను ప్రజలను అప్రమత్తం చేయాల్సిన కేసీఆర్ నిద్ర మత్తులో జోగి ఇంట నష్టంతో పాటు ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమయ్యాడని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌లు రెండు ఒకే తాను పిట్టలని కాంగ్రెస్‌లో గెలిచిన చివరికు బీఆర్ఎస్‌లో చేరాలినసందేనని అన్నారు.

## పారిశుధ్యంపై అధికారులు శ్రద్ద వహించాలి: కొత్వాల



**పాల్వంచ, జూలై 31 - ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యంపై శ్రద్ద వహించి అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీలో కొత్వాల విస్త్రతంగా పర్యటించారు. వీధుల్లో తిరిగి డ్రైనేజీ, రోడ్లను పరిశీలించారు. మహిళలతో మాట్లాడారు. సేమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సుమారు 1.30 కోట్లతో రోడ్లు, డ్రైన్లు మంజూరు చేయించారని, దానితో ఈ ప్రాంతంలో 90 శాతం సమస్యలు తీరాయన్నారు. మిగతా పనులకు త్వరలో మంజూరు కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి రాము, జూపల్లి దుర్గాప్రసాద్, దారా చిరంజీవి, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పుల్లారావు, డేవీడ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎంవీ చారీ, వేణు, దుర్గయ్య, కృష్ణలు పాల్గొన్నారు.



## సింగరేణి విద్యార్థులు ప్రతిభ చాటాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 31 ః**

సింగరేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభను చాటాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన సందర్భంగా అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, హెచ్ఎం స్వరూపారాణి, కృష్ణబాబు, రాజసింహ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు నిర్వహించాలి: కలెక్టర్

**కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త:**



తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై ప్రతీ ఇంటికి అవగాహన కార్యక్రమాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో మాతాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణపై వైద్య, డీఆర్‌డీఏ, విద్య, సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలు, మున్సిపల్, పంచాయతీ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఆగస్టు 1నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమాధికారి సబిత, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఎంహెచ్‌వో శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, ఉపాధి కల్పన అధికారి విజేత పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

**హెల్త్‌కార్డులు, నివాస స్థలాల పంపిణీకి చర్యలు తీసుకోండి**

**టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణ**

**జిల్లా వ్యాప్తంగా ఐజేయూ పోస్టుకార్డు ఉద్యమం విజయవంతం**



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

ఉద్యమకారునిగా, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్‌కార్డులు లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకపోయిందన్నారు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మంలో టీయూ డబ్ల్యూజే(ఐజేయూ) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు నివాస స్థలాలు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి స్వయంగా పోస్టుకార్డులు రాసే కార్యక్రమాన్ని ఐజేయూ తీసుకున్న విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాంనారాయణ మాట్లాడుతూ.. పేరుకే హెల్త్ కార్డులు ఉన్నాయని అవి ఎక్కడా ఏ ఆసుపత్రిలోనూ చెల్లబాటు కావడం లేదన్నారు. కొంత మందికి అసలు హెల్త్‌కార్డులు జారీ కాలేదన్నారు. చూసుకోవడానికి తప్ప ఆపదలో ఆదుకునే పరిస్థితిలో హెల్త్‌కార్డులు లేవని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనారోగ్యాల బారిన పడి పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. తక్షణమే హెల్త్‌కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు నివాస స్థలాల సమస్యకు పరిష్కారం చూపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కృషి ప్రశంసనీయమని అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజవకర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు పంపిణీ చేసే విధంగా స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందరికీ నివాస స్థలాలు ఇచ్చే విధంగా జీవోను విడుదల చేయాలని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన లభించిందన్నారు. అన్ని మండలాల్లోనూ ఈ కార్యక్రమాన్ని స్థానిక నేతలు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి శివానంద, రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణమూర్తి, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, ఎస్‌కె మోహినుద్దీన్, వై జనార్ధనాచారి, తాళ్లూరి మురళి, ప్రెస్‌క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, నగర కోశాధికారి రాయల బసమేశ్వరరావు, యూనియన్ నాయకులు మేడి రమేష్, సత్యనారాయణ, కళ్యాణ్, ఏలూరి వేణుగోపాల్, కమటం శ్రీనివాస్, మధులత, సాగర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వరరావు, గడల నర్సింహారావు, మణికుమార్, రాంబాబు, ప్రసాద్, శ్రీధర్, రాయల సతీష్, కిరణ్, మాధవరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# ముంపు బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం



**కొనసాగుతున్న ఇంటింటి సర్వే**

**బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ**

**వైద్య పారిశుద్ధ్య పనులు ముమ్మరం**

**విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్**

ఖమ్మం, జూలై 31, ప్రభాతవార్త :

మున్నేరు ముంపు బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. సోమవారం టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, బాధితులకు సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మున్నేరు ముంపు ప్రాంతాలు బొక్కలగడ్డ, మోతినగర్, పద్మావతి, వెంకటేశ్వరనగర్, సమ్మక్కసారక్క, జూబ్లీక్లబ్,



రామన్నపేట, అగ్రహార, దంసలాపురం పర్యటించి ముంపు సహాయక చర్యలను తనిఖీ చేసి ఇంటింటికి తిరుగుతూ వరద ఏ మేరకు వచ్చింది..? ఏఏ నష్టం...? ఎంత మేర జరిగింది అడిగి తెలుసుకుని నష్ట నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బాద్యతలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభ ఇనవ్, జడ్పీ సీఈవో అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్యాధికారిణి డా॥ బి మాలతి, జిల్లా పౌర సంబంధాల అదికారి గౌస్ పాల్గొన్నారు.

## సకాలంలో సమర్ధవంతంగా పని చేస్తున్న తిలక్

**-డిసిసి అధ్యక్షుడు దుర్గా ప్రసాద్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

పార్టీ అప్పగించిన బాధయతలను సకాలంలో సమర్ధవంతంగా నిర్వహించడంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఖమ్మం నగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ ముందుంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పి.దుర్గప్రసాద్ కొనియాడారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇంచార్జిగా ఉన్న తిలక్ మండల పార్టీ ఇంచార్జిలను సమన్వయ పరుచుకుని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించారు. ఆ నివేదికను జిల్లా కాంగ్రెస్ కమిటీకి తిలక్ అందజేశారు. నివేదికను తిలక్ డిసిసికి సమర్పించారు. నివేదిక సకాలంలో అందజేసిన బాలగంగాధర్ తిలక్‌ను డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అభినందించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని దుర్గా ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ ఇన్చార్జిలు వైరా కూరపాటి కిషోర్, కొనిజర్ల వేముల కృష్ణప్రసాద్, సింగరేణి భానోత్ రామ్మూర్తి, జూలూరుపాడు బాటూరు కృష్ణారావు, ఏన్కూరు కిలారు అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో 4-చెరువులకు గండ్లు

**మిషన్ కాకతీయ పనులతో పటిష్టంగా చెరువులు**

**లోతట్టు ప్రాంతాల్లో గృహాలు నిర్మించుకోరాదు....**

**అనుమతులు లేకుండా బప్పర్ జోన్‌లో గృహాలు నిర్మిస్తే కఠిన చర్యలు**

**విలేకరుల సమావేశంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరింగ్ శకంర్‌నాయక్**

ఖమ్మం, జూలై 31, ప్రభాతవార్త :



భారీ వర్షాలకు జిల్లాలో 4చెరువులకు గండ్లు పడ్డాయని మరో 2లిఫ్టులు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయని, మరో 3 కాల్వలు కోతకు గురి అయ్యాయని ఇరిగేషన్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ జి శంకర్‌నాయక్ తెలిపారు. సోమవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరదలు పెద్ద ఎత్తున రావడంతో ముదిగొండ మండలం కట్టకూరులోని పెద్ద చెరువుకు, కూసుమంచి మండలంలోని గంగాదేవి, చింతకాని మండలంలోని గుడికుంట, కారేపల్లి చెరువుకు గండ్లు పడినట్లు తెలిపారు. తిరుమలయాపాలెం మండలంలోని అజ్మీర తండాలో 2లిఫ్ట్ షెడ్లు, లక్ష్మీపుంంకు, నాగార్జున సాగర్ 21ఎంబీసీ కాల్వకు, పెనుబల్లి, కొండపల్లి కాల్వలకు గండ్లు పడినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసినప్పటికీ వరదల ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికి ముందస్తుగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పనులతో వందలాది చెరువులు చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు. వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో ఎవ్వరు కూడా గృహాలు నిర్మించకూడదని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎన్వోసీ తీసుకోవాలని, బపర్ జోన్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో కూడా గృహాలు నిర్మించరాదని నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరైనా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనేక చెరువులకు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయని, అమ్మాయి అని అనేక చెరువులకు పనులు చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మాతృశ్రీలో ఉచిత పెర్టిలీటీ క్యాంపు

ఖమ్మం, జూలై 31, ప్రభాతవార్త :




ఖమ్మంలోని మా తృశ్రీ పెర్టిలీటీ సెంటర్‌లో సంతానం లేని దంపతులకు గత 3రోజులుగా ఉచిత సేవలు క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో ఉచిత కన్సల్టెషన్ ఉచిత అండశయ స్కానింగ్, వీర్యకణాల పరీక్ష, ఇతర రక్తపరీక్షలు, ఉచిత అండాలజీ కన్సలేషన్ ఉచిత ఎంబ్రియాలజిస్ట్ కన్సల్టేషన్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో వైద్యులు నీరజ, రాజేష్, అనిల్‌రెడ్డి, వంశీ, జ్యోతిలు ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద్భంగా డా॥ నీరజ మాట్లాడుతూ... కేవలం జీవనశైలి మార్పు సూచించడం ద్వారా కొంత మందికి సరైన మందుల ద్వారా ఐవీఎఫ్, ఐయుఐ అనే ప్రక్రియ ద్వారా అందరికీ కూడా చాలా తక్కువ ఖర్చులో సంతాన ప్రాప్తి కలుగుతుందని చెప్పారు. ఈ సంస్థలో ఐవీఎఫన ప్రక్రియను లైవ్ వీడియోస్ నూతన వైద్య విధానాలతో చేయడం జరుగుతుందని అందువల్ల ఈ సంస్థల్లో ఐవీఎఫన చికిత్స పొందిన వాళ్ళను కూడా అత్యధిక సక్సెస్ రేట్ సాదించడం జరుగుతుందన్నారు. మాతృశ్రీ సంస్థ చేస్తున్న ఉచిత సేవ కార్యక్రమాలపై పలువురు అభినందనలు తెలిపారు.




## రేపు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

*అశ్వాపురం,జులై31,ప్రభాతవార్త.*

రేపు (బుధవారం)మధ్యాహ్నం 3గంటలకు మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య,పొంగులేటి శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు తెలిపారు.ఈ సమావేశానికి కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రచారకమిటి కో చైర్మన్,ఎలక్షన్ కమిటి సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య హాజరవుతున్నారని తెలిపారు. సమావేశానికి ముందు తోగ్గూడెంలోని సమ్మక్క-సారలమ్మ గుడివద్ద నుండి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వసతి గృహాల్లో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 31 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వసతి గృహాల్లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. మణుగూరు మండల కేంద్రంలోని అశోక్‌నగర్ నందు గల బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, రాంప్రసాద్, ప్రవీన్, హిమబిందు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హరితహారం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 31 :*




మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ చేతుల మీదుగా మొక్కలు నాటి ట్రీ గార్డ్సు ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ సమ్మయ్య, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న కమీషనర్

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ కార్యక్రమం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆధ్వర్యంలో పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమీషనర్ సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయని, అదేవిధగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతోపాటు పలు సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు.వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్‌హెచ్‌ఓ అధికారులకు ఆదేశించారు.

# మేమున్నాం ఆదుకుంటాం

**-ప్రజలు ధైర్యంగా వుండాలి**

**-మండలంలో విస్తృతంగా పర్యటించిన రేగా**

*పినపాక,జులై31,ప్రభాతవార్త.*



ప్రభుత్వవిప్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సోమవారం మండల పార్టీ శ్రేణులతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఏడూళ్ళ బయ్యారం పంచాయతీలోని రావిగూడెంలో వరద ప్రభావానికి దెబ్బతిన్న రహదారిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను చరవాణిలో ఆదేశించారు. ముంపుకు గురైన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్చిరెడ్డిపల్లి పంచాయతీలో పెద్దవాగు వరద ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు అండగా వుంటామని భరోసా కల్పించారు. చింతలబయ్యారం, సింగిరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బాధితుల సమస్యలను,జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.జానంపేట పంచాయతీలోని భూపతిరావుపేటలో పర్యటించి గోదావరి ఉధృతిని పరిశీలించారు.అనంతరం టి కొత్తగూడెం గ్రామప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలు చెప్పేవారు పనులు చేయరని వారి మాటలు నమ్మవద్దని హితవు పలికారు.ముంపు బాధితులను రాష్ట్రప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని తెలిపారు.ప్రకృతి విలయానికి నష్టపోయిన ప్రతి కుటుంబానికి అండగా వుంటామన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కాలం వెల్లబుచ్చుతున్నాయని విమర్శించారు.నియోజకవర్గంలోని ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగావుంటూ మూడోసారి పట్టంకట్టడం ఖాయమన్నారు.అనంతరం జెడ్పీటీసీ సుభద్రాదేవి వాసుబాబు ఇంట్లో ఏర్పాటుచేసిన తేనీటివిందుకు హాజరైన రేగాను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ,పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు పగడాల సతీష్‌రెడ్డి, సత్తిబాబు,పీఏసీఎస్ అధ్యక్షులు రవిశేఖరవర్మ,ఆత్మకమిటి చైర్మన్ పొనుగోటి భద్రయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోడిపుంజుల వాగు బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**-సింగరేణి యాజమాన్యం వెంటనే విచారణ జరపాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కోడిపుంజుల వాగుపై బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం కూనవరం రైల్వే గేట్ వద్ద కోడిపుంజుల వాగుపై నిర్మించిన బ్రిడ్జి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత అధ్వానంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారని ఈ నిర్మాణ పనులపై తక్షణమే పూర్తి స్థాయి విచారణ చేపట్టాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టర్, పనులు పర్యవేక్షించిన సివిల్ డిపార్టుమెంటు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు రూ.85లక్షల వ్యయంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి నాసిరకం పనులు చేశారని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక లేకుండా సింగరేణి అధికారులు తమ ఇష్టానుసారంగా కమీషన్ల కోసం బ్రిడ్జి నిర్మించారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతోపాటు అనేక ఇండ్లు నీట మునిగి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారని అన్నారు. ఇంతకు ఇది చప్టానా లేక బ్రిడ్జినా అనేది సింగరేణి అధికారులే చెప్పాలన్నారు. ఎవరైనా బ్రిడ్జి నిర్మిస్తే భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని బ్రిడ్జి నిర్మాణం చేపడతారని అన్నారు. అందుకు విరుద్ధంగా కోడిపుంజుల వాగుపై బ్రిడ్జి నిర్మించారని ఇది ఏమాత్రం సింగరేణి ఇంజనీయర్లు సోయి లేకుండా నిర్మించారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థ యాజమాన్యం బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టి కాంట్రాక్టర్, సివిల్ డిపార్టుమెంటు అధికారులపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మండల, పట్టణ సీపీఐ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, సోందె కుటుంబరావు, అక్కి నర్సింహారావు, బి.వీరస్వామి, ఎస్వీ నాయుడు, బాడిష సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అబద్ధపు మాటలే

**-దమ్ముంటే వాస్తవాలు చెప్పాలి**

**-పులుసు బొంత, ఒట్టివాగు ప్రాజెక్టుల తట్టెడు మట్టి తవ్వలే**

**-ప్రభుత్వ విప్ రేగాపై మాజీ ఎమ్మెల్యే పాయం ఫైర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 31 :*



మీకు దమ్ముంటే ప్రజలకు వాస్తవాలు చెప్పాలని, అన్ని అబద్ధపు మాటలతో పూట గడుపుతున్నారని, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుపై మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఆయన సోమవారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తన హాయంలో మంజూరైన అభివృద్ధి పనులనే ఇప్పటి వరకు పూర్తి చేయలేదని అన్నారు. కొత్తగా తెచ్చిన పనులేంటో, చేసిన అభివృద్ధి ఏమిటో వాస్తవాలు మాట్లాడే దమ్ము ధైర్యం ఎమ్మెల్యే రేగాకు లేదన్నారు. రైతులకు పుష్కలంగా సాగు నీరు అందించాలనే దృఢసంకల్పంతో ఒట్టివాగు, పులుసు బొంత ప్రాజెక్టుల కోసం ఎంతో శ్రమ పడ్డానని అన్నారు. ఈ రెండు ప్రాజెక్టులకు నువ్వు తట్టెడు మట్టి తవ్వలేదన్నారు. అన్ని చిల్లర మాటలు, సోషల్ మీడియాలో సొల్లు కబుర్లతో ఎమ్మెల్యే రేగా ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. సొమ్ము ఒకరిది సోకులు ఒకరివి అన్నట్లుగా నేను తీసుకువచ్చిన పనులకే శంఖుస్థాపనలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూంలు పూర్తి చేయకపోవడంతో పిచ్చి చెట్లు మొలిశాయన్నారు. నీ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని సోషల్ మీడియాలో డబ్బాలు కొడుతున్నారే తప్ప చేసిన పని ఏమీ లేదన్నారు. అబద్ధపు మాటలు, చిల్లర చేష్టలు మానుకోవాలని, ప్రజలు గమనిస్తున్నారని సరైన గుణపాఠం తప్పదన్నారు. పినపాక ఏజెన్సీల్లో చేసిన అభివృద్ధి శూన్యం అని, అవినీతి అక్రమాలు మాత్రం తాండవిస్తున్నాయని అన్నారు. భూ దందాలు, కబ్జాలు, ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని ప్రజాస్వామ్యం పినపాకలో ఖూనీ అయిందన్నారు. ఇప్పటికైనా పనికి మాలిన మాటలు మానుకోని ఎమ్మెల్యే రేగా కాంతారావు నోరు అదుపులో ఉంచుకోవాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, కన్వీనర్ చందా సంతోష్‌కుమార్, బీరం సుధాకర్‌రెడ్డి, పీరినాకి నవీన్, కేవీ రావు, పుచ్చకాయల శంకర్, వెలగపల్లి జాన్, ఎంకేఎం రాజు, ఆవుల సర్వేశ్వర్‌రావు, తరుణ్‌రెడ్డి, కనకయ్య, వెంకట్రావ్, రాజలింగు, కాటి భిక్షంలు పాల్గొన్నారు.

## కాంటాక్టు కార్మికులకు జీవో ప్రకారం వేతనాలివ్వాలని వినతి



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీవో నెంబర్ 60 ప్రకారం అమలు చేయాలని కోరుతూ కాంటాక్టు కార్మికులు సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాంటాక్టు, ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు వేతనాలు పెంచారని, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఇప్పటి వరకు పైసా కూడా పెంచలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో 60 శాతం కాంటాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, ఈ ఏడాది రూ.2184 కోట్ల లాభాలు వచ్చాయని యాజమాన్యం ప్రకటించిందని, అందులో రూ.700 కోట్లు కార్మికులకు లాభాల వాటా ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన యాజమాన్యం, బొగ్గు ఉత్పత్తిలో 60 శాతం మంది పాల్గొంటున్న కాంటాక్టు కార్మికులకు మాత్రం ఇవ్వవలసినవి ఇవ్వడం లేదని తెలిపారు. తక్షణమే తమకు జీవో నెంబర్ 60ని అమలు చేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ఇల్లెందు ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన పథకం పనితీరును పర్యవేక్షించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడ టాయిలెట్స్ లేవని, వర్షం వస్తే భోజనం చేయడానికి ఇబ్బందిగా ఉందని, దాని కోసం డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యం మెరుగు పర్చాలని, అటెండర్, స్కావెంజర్‌లను మున్సిపాలిటీ నుంచి ఏర్పాటు చేయాలని, మెనూ ప్రకారం భోజనం అందడం లేదని తెలిపారు. కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయడం లేదని, దుర్భర స్థితిలో ప్రభుత్వ పాఠశాల ఉందని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వినయ్, రాజ్‌కుమార్, సాయి, భారత్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికులకు అండగా బిఎస్‌పి

కామేపల్లి, జూలై 31 ప్రభాతవార్త : గ్రామ పంచాయితీ కార్మికులకు బిఎస్‌పి అండగా ఉంటుందని వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికై అలుపెరగకుండాపోరాడుతామని ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ బాదావత్ ప్రతాప్ స్పష్టం చేశారు.కామేపల్లిలో నిర్వహిస్తున్న కార్మికుల దీక్షా శిబిరాన్ని సోమవారం సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటు జరిగితే ఉద్యోగాలు వస్తాయని నమ్మించి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రోజు ధర్నాలు, రాస్తారోకోలు, రిలే నిరాహారదీక్షలు చేస్తున్న వారిని పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు.గ్రామ పంచాయితీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలను అందించాలని, పీఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19,500లు వేతనం చెల్లించాలని కోరారు.జీవో 60ప్రకారం స్వీపర్లకు వేతనం చెల్లించాలని కోరారు.కారోబార్ బిల్ కలెక్టర్‌ను సహాయ కార్యదర్శిగా రద్దు చేయాలని, గ్రామ పంచాయితీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలను వర్తింప చేయాలన్నారు.విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారాన్ని ప్రభుత్వమే భీమా పథకం ద్వారా చెల్లించాలన్నారు.

## సింగరేణిలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితల గనిలో విధులు నిర్వహిస్తూ సోమవారం ఉద్యోగ విరమణ పొందుతున్న ఫోర్‌మెన్ పి.నాగేశ్వరరావు, ఈపీ ఫిట్టర్ వై.రాధాకృష్ణ, ఈపీ ఆపరేటర్ బి.కన్నయ్యలను ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సినటువంటి బెనిఫిట్స్ గ్రాట్యుటీ, సీఎంపీఎస్, పెన్షన్ ఆర్డర్, ఎఫ్‌బిఐఎస్ మొత్తం వారికి అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకిత భావంతో పనిచేసి అందరిమన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. రిటైర్మెంట్ రోజునే వారికి రావాల్సినటువంటి బెనిఫిట్స్ అందేలా కృషి చేసినటువంటి పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ అధికారి శివప్రసాద్, ఇన్‌ఛార్జ్ ఇంజనీర్ నరసింహారావు, ఏరియా ఉపాధ్యక్షులు రంగనాథ్, పిట్ కార్యదర్శి కోటయ్య, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో పరిశుభ్రత చర్యలు



ఇల్లెందు, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవం ఉత్సవాలను పురస్కరించుకొని ఇల్లెందు సింగరేణి పాఠశాలలో 125వ వారం కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పరిశుభ్రత చర్యలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా మంచి వాతావరణంలో ఉండటమే కాకుండా అనారోగ్యాలు దరిచేరకుండా ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీవీ నర్సమ్మ, బొద్దుల శ్రీనివాస్, టి.సీతామహాలక్ష్మి, డి.మేరి, ఎస్.పద్మావతి, ఎస్.సుధాకర్, ఎస్.వీరభద్రయ్యలు పాల్గొన్నారు.

## ఇల్లెందులో కార్మిక గర్జన గోడపత్రికల ఆవిష్కరణ



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే సివిల్ కాంటాక్ట్ కార్మికుల మస్టర్ అడ్డా వద్ద కార్మిక గర్జన గోడ పత్రికల్ని సోమవారం ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ, జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి క్యాబినెట్ సమావేశంలో కాంట్రాక్ట కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రాబోయే ఎన్నికల్లో సింగరేణి కాంటాక్టు కార్మికులు బీఆర్ఎస్ పార్టీకి బుద్ది చెబుతారని అన్నారు. వేతన జీవోలకు వెంటనే గెజిట్ విడుదల చేయలన్నారు. ఆగస్టు 4న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ చలో హైదరాబాద్ కార్మిక గర్జనను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, కాంటాక్టు వర్కర్స్ నాయకులు లింగమూర్తి, శ్రీనువారి, శ్రీనివాస్, రాజేశ్వరి, లీలాబాయ్, గంగ, జమున, తరుణ్, దుర్గసాల్‌కి తదితరులు పాల్గొన్నారు.




## వరద ముంపు బాధితులకు దుప్పట్లు పంపిణీ



గుండాల, జులై 31 ప్రభాతవార్త : ఇటీవల భారీ వర్షాల కారణంగా ముత్తాపురం గ్రామంలో వరద ముంపుకు గురైన బాధితులకు అదే గ్రామానికి చెందిన ముక్తి నర్సయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి దుప్పట్లు, నిత్యావసరాలు సోమవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద ముక్తి ముత్తయ్య మాట్లాడుతూ మన గ్రామానికి చెందిన ముక్తి నర్సయ్య ఉద్యోగరీత్యా ఖమ్మంలో ఉంటూ వరద ముంపు విషయం తెలుసుకొని వరద బాధితులకు దుప్పట్లు, నిత్యావసరాలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గ్రామం ఏర్పాటు నుండి ఇలాంటి విపత్తులు ఏరోజు రాలేదని జల ప్రలయంతో భారీనష్టం జరిగిందన్నారు. గ్రామస్తులకు సహాయసహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్తి లక్ష్మి, ముక్తి కృష్ణమూర్తి, ముక్తి జనార్దన్, ముక్తి లక్ష్మి, నరేశ్, ఎట్టి ముత్తయ్య, చింత రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్న ఆశయాలను కొనసాగిస్తాం



గుండాల, జులై 31 ప్రభాతవార్త : అను నిత్యం పేదప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేసి భూటకపు ఎన్కౌంటర్‌లో అశువులుబాసిన లింగన్న ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా జిల్లా నాయకులు ఈసం శంకరన్న, మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ అజయ్‌లు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం అమరుడు లింగన్న 4వ వర్ధంతిని పురస్కరించుకొని లింగన్న చిత్రపటానికి పూలమాలలువేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం కొనసాగిన విప్లవోద్యమంలో ప్రధాన భూమిక పోషించిన లింగన్న జులై 31 2019న రోళ్ళగడ్డ వద్ద జరిగిన భూటకపు ఎన్‌కౌంటర్‌లో మరణించారన్నారు. లింగన్న సమాజంలో దోపిడి, పీడన, అసమానత్వం పోవాలని సమసమాజ స్థాపన జరగాలన్న ఆయన కలలు నేటి యువత పునికిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈసం కృష్ణ, ననవ కుమార్, కోడూరి జగన్, ఎం పాపారావు, పూనెం మంగయ్య, తెల్లం రాజు, మొక్క సంతు, ఎస్‌కె వసీమ్, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అలవెన్సులు పొందే వారిని సస్పెండ్ చేయాలి



*అన్నపురెడ్డిపల్లి, జూలై 31, ప్రభాతవార్త*

పాఠశాలలో అందుబాటులో ఉంటూ, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయవలసిన ఉపాధ్యాయులేస్థానికంగా అందుబాటులో ఉండకుండా, ప్రభుత్వం అందించే ఏజన్సీ అలవెన్సుల కోసం తప్పుడు పత్రాలతో ప్రజా ధనాన్ని అన్యాయంగా పొందుతున్నారని, ఇలా అక్రమంగా అలవెన్సులు పొందే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుని వారిని సస్పెండ్ చేయాలని యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన సైకల్ యాత్ర సోమవారం మండల కేంద్రానికిచేరింది. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఘశాల ఆవరణం బందెల దొడ్డిని తలపించేలా ఉందని, మరుగుదొడ్ల అపరిశుభ్రతతో పాటు మెనూ ప్రకారం భోజనం లేదన్నారు. పాఠశాలలో ఎక్కుమంది ఉపాధ్యాయులుఅంతర్‌జిల్లా నుండి వస్తూ ప్రభుత్వం అందించే ఏజన్సీ అలవెన్సుల కోసం తప్పుడు పత్రాలను సమర్పించిఅలవెన్సులు పొందుతున్నారని, గత సంవత్సరం విద్యాభోదన సరిగా లేక పదవ తరగతి విద్యార్థులు అధికశాతంఫెయిల్ అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కోట్లు ఖర్చు చేస్తున్నామనిచెపుతున్నా క్షేత్రస్థాయిలో అది కనిపించటం లేదన్నారు. పాఠశాలల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులు భవిష్యత్తును కాపాడాలని, అక్రమ అలవెన్సులు తీసుకునే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలంటూ వాన్నూత్నంగాదున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఈయన వెంట జిల్లా కార్యదర్శి వీరభద్రం, డివిజన్ ఇన్‌చార్జ్ తానంవంశి, అభిమిత్ర, నాగకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు అండగా ఉంటాం



*కురవి, జూలై31, ప్రభాతవార్త*

గుడిసెవాసులు వేసుకున్న గుడిసెల్లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చే వరకు వారికి అండగా ఉంటామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వకపోవడం వలన ఎర్రజెండా ఆధ్వర్యంలో భూపోరాటాలు కొనసాగుతున్నాయని పేదలకు సీపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఓట్ల కోసమో, పదవుల కోసమో కాకుండా పేదప్రజల సంక్షేమం కోసం అనునిత్యం సమరశీల ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, కన్నె వెంకన్న, అప్పల వెంకన్న, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి 50వేలు అందించిన నెహ్రూనాయక్

*కురవి, జూలై31, ప్రభాతవార్త*

మండలంలోని బంగ్యతండా, తావుర్యతండాలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్‌పార్టీ మండల బాధ్యులు వద్దుల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఆదివాసి వైస్‌చైర్మన్, డోర్నకల్‌నియోజకవర్గ బాధ్యులు మాలోతు నెహ్రూనాయక్ రూ.50వేలు అందజేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దేవాలయాలు నిర్మించుకోవాలని అందుకు నావంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈసారి తప్పకుండా పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసమే నేను రాజకీయంలోకి వచ్చానని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతదూరం అయినా వెళ్తానని అన్నారు.

# కొత్తగూడెం తరలిన జిపి కార్మికులు

*దమ్మపేట, జూలై 31 ప్రభాతవార్త:*



పలు న్యాయమైన సమస్యల పరిష్కారానికి గత 25రోజులుగా నిరవధిక సమ్మెచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం జిల్లా కేంద్రం కొత్తగూడెం తరలివెళ్ళారు. కార్మికులు ఆటోల్లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు చేరుకొని అక్కడ నిరసన తెలియజేశారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

# గండుగులపల్లిలో ఆరోగ్య శిబిరం

*దమ్మపేట, జూలై 31 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఆరోగ్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ దివాకర్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. ఎక్కువ మంది విద్యార్థులు కళ్ళకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు గుర్తించి విద్యార్థులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కళ్ళకు సంబంధించిన ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఐదు నుండి ఏడు రోజులు రెస్ట్ తీసుకుంటే తగ్గిపోతుందని అంతే కాకుండా ఒకరికి వసేన మిగతా విద్యార్థులకు వచ్చే అవకాశం ఉంది కావున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పిల్లలకు ఐడ్రాప్స్, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కోటీశ్వరి, సూపర్‌వైజర్ బషీరుద్దీన్, ఆశా కార్యకర్త భాగ్యమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ఇందిరమ్మ బాట : నాగమణి



*అన్నపురెడ్డిపల్లి, జూలై 31, ప్రభాతవార్త*

కాంగ్రేస్ ప్రభుత్వ ఎజండాను ప్రజలకు చేరువ చేసే ఉద్దేశ్యంతో పల్లె పల్లెకు ఇందిరమ్మ బాట అనేకరపత్రాలను గడపగడపకు అందజేయటం జరుగుతుందని టిపిసిసి మెంబర్, ములకలపల్లి జడ్పీటిసి సున్నంనాగమణి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామంలో మండల అధ్యక్షులు వనమా గాంధీతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి కరపత్రాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కుటుంబ పాలనకు స్వస్థిచెప్పి కాంగ్రేస్ పార్టీని ఆదరించాలని, పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల ఋుణమాఫీ, ఐదు వందలకు వంటగ్యాస్, నిరుద్యోగులకు 4 వేల బృతి, వృద్దులకు, వితంతువులకు4 వేల పెన్షన్‌తో పాటు ఎజండాలో ఇచ్చిన పలు హామీలను నెరవేరుస్తుందని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలోనాయకులు ఇనపనూరి జమలయ్య, ప్రసాద్, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, ఊకే వసంతరావు తదితరులుపాల్గొన్నారు.

---






# ఆశ్రమ విద్యార్థులకు వైద్య పరీక్షలు



*దమ్మపేట, జూలై 31 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాత చీపురుగూడెం, మారప్పగూడెం ఆశ్రమ పాఠశాలల్లో దమ్మపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. జ్వరంతో బాదపడుతున్న ఐదుగురిని గుర్తించి రక్తనమూనాలు సేకరించారు. ఎవరికి మలేరియా లేదని వైద్యులు నిర్ధారించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ఎటువంటి జ్వరాలకైన పిహెచ్‌సిలో పరీక్షలు, చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి:సిఐటియు



*అశ్వారావుపేట రూరల్, జూలై 31 ప్రభాతవార్త:*

మధ్యాహ్నభోజన కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నభోజన కార్మికులు స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఏడు నెలలుగా కోడిగుడ్డు బిల్లులు, 3 నెలలుగా వంట బిల్లులు, 3నెలల వేతనాలు కోరారు. ప్రభుత్వం సక్రమంగా బిల్లులు విడుదల చేయని కారణంగా కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇవ్వాలని కోరారు. లేకుంటే మరో సమ్మెకి కార్మికులు వెళ్ళవలసి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీతారాములమ్మ, కనకమ్మ, విజయ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పేట నూతన సిఐగా కరుణాకర్ బాధ్యతలు

*అశ్వారావుపేట రూరల్, జూలై 31 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల ఇటీవల నిర్వహించిన బదిలీల్లో భాగంగా స్థానికంగా సిఐగా పనిచేసిన బాలకృష్ణ బదిలీ కాగా ఆయన స్థానంలో సత్తుపల్లిలో సిఐగా పనిచేస్తున్న కరుణాకర్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐగా బాధ్యతలు చేపట్టారు.

# మణిపూర్ ఘటనను ఖండించిన ఫాస్టర్స్ ఫెలోషిప్ సంఘం



**కారేపల్లి, జూలై 31, (ప్రభాతవార్త) :** మణిపూర్‌లో కొకి తెగకు చెందిన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి దారుణంగా చేసి దారుణంగా హింసించి చంపివేసిన ఘటన అమానుషమని మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘం వ్యవస్థాపకులు తన్నీరు మధుసూదన్‌రావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల బెరాకా అఫోస్టలిక్ చర్చి మాదారంలో గల ప్రభు ఏసు మందిరం అందు సోమవారం ఫాదర్ బాలరాజు, ఫాదర్ పురుషక్షత్తమరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... సభ్య సమాజం తలదించుకునే విధంగా జరిగిన ఈ దారుణ అకృత్యం, దేశ ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. అన్నారు. స్త్రీలను పవిత్రంగా కొలిచే ఈ దేశంలో ఇంతటి దారుణం జరగటం సిగ్గుచేటని ఇప్పటికైనా మణిపూర్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సత్వరమే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కట్టినమైన చర్యలు తీసుకొని శాంతి భద్రతలు అమలు చేసి రాష్ట్ర ప్రజలలో మనోధైర్యం నింపాలని కోరారు. దీనికి నిరసనగా సంఘ సభ్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా మణిపూర్ రాష్ట్రంలో శాంతి చేకూరాలని ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సైమన్ పీటర్, కార్యదర్శి సాలెంరాజ్, గౌరవ సలహాదారులు ప్రేమసాగర్ (గండమాల) జాన్ ప్రకాస్, స్టిపెన్ పాల్, విలియం కేరి, జయరాజు, లాజరస్, ఉపేందర్, అఖిల్, మాత ఎస్తేర్ జాయిల్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, జూలై 31, (ప్రభాతవార్త) :** కారేపల్లి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన తమ్మలపల్లి విజయ మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని మండల టీఆర్ఎస్ నేతలు సోమవారం పరామర్శించారు. దశదిన కర్మకు హాజరై వారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, నాయకులు కోటప్పరావు, జగ్గయ్య, తొగరు రమేష్, అదెర్ల రామారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ కార్డుల ఉద్యమ పిలుపు విజయవంతం



**కారేపల్లి, జూలై 31, (ప్రభాతవార్త) :** కారేపల్లిలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకులు తాతా శ్రీనివాసరావు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రులల్లో చలామణి అయ్యే విధంగా చూడాలని కోరుతూ టీయుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్, రావుల కార్డులు రాసి, బాక్సులో వేసి, పోస్ట్ కార్డు ఉద్యమ పిలుపును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తాతా శ్రీనివాసరావ మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఏలాంటి సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇకనైనా స్పందించి జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టీయుడబ్ల్యుజే (ఐజేయు) యూనియన్ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్, ముక్కా వెంకటేశ్వర్లు, గుడెల్లి శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్, కేతిమల్ల సురేస్, భయ్యా నాగేశ్వర్, బానోత్ బాలునాయక్, నాగరాజు, రమేష్‌లు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్ ప్రవేశాలు



**కారేపల్లి, జూలై 31, (ప్రభాతవార్త) :** కారేపల్లి తెలంగాణ ఓపెన్ స్కూల్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి ప్రవేశాలకు ఆగస్టు 10వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవచ్చని ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలో ఓపెన్ స్కూల్‌కు సంబంధించి గోడపత్రికను ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో చెరుకుమళ్ళ శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చదువుకునేందుకు అవకాశం తక్కువ ఉన్నవారు ఇంటర్ 10వ తరగతి ఉత్తీర్ణులయ్యేందుకు ప్రభుత్వం ఓపెన్ స్కూల్స్ ప్రవేశపెట్టిందన్నారు. ఓపెన్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ప్రచారం చేస్తున్న క్రమంలో కార్యాలయం ఉద్యోగులు, పంచాయితీ కార్మికులు తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిబంధనలు కనుగుణంగా అభ్యర్ధులు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కెసిఆర్‌కు పోస్ట్‌కార్డుల ద్వారా వినతి



**వైరా,జులై31,(ప్రభాతవార్త):** వైరాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఐజేయు, టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డుల ద్వారా జర్నలిస్టులు విన్నవించారు. వైరా పోస్టాఫీస్ వద్ద పోస్ట్ డబ్బాలో కార్డులు వేసి జర్నలిస్టులు తమ ఆవేదనను గుర్తించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి 9 సంవత్సరాలు దాటిన హామీ నేటికి అమలు కాలేదని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్‌కార్డు సమస్య తీవ్రంగా ఉందని, ఇచ్చిన కార్డులు పనిచేయడం లేదని తమ ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె, ఐజెయు జర్నలిస్టు సంఘం నాయకులు ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, దాసరి శ్రీనివాసరావు, గద్వాల్ రవీందర్, కొత్తా వెంకటేశ్వర్‌రావు, ఏదునూతల బుచ్చిరామారావు, సూతకాని శ్రీకాంత్, ఆది శ్రీకాంత్, పెద్దప్రోలు నవీన్, మోదుగు వినోద్, మనోహర్, శేషగిరి, షేక్ అతావుల్లా, కృష్ణ, సత్తెనపల్లి నర్సింహారావు, రేచర్ల నాగరాజు, శ్రీను, ముదిగొండ మహేష్, సుభాని, పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పరస ట్రస్ట్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు



**కారేపల్లి, జూలై 31, (ప్రభాతవార్త) :** కారేపల్లి కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ డా॥ పరస పట్టాబి రామారావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఉసిరికా యలపల్లి కోట మైసమ్మ దేవస్థానం నందు అర్చక సిబ్బంది కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. మరేన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొత్తలంక కైలాస్ వర్మ, సాయిరాంవర్మ, మోహన్, జూనియర్ అసిస్టెంట్ గణిత నారాయణ, లలిత్, సాయి, పరస సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి పలు పార్టీల నాయకుల చేరిక





**వైరా,జులై31,(ప్రభాతవార్త):** వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములునాయక్ సమక్షంలో కొణిజర్ల మండలం కొండవనమాల, పెద్దమునగాల, సింగరాయపాలెం, అన్నవరం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే రాములునాయక్ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని దేశ భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో ఉచిత కరెంటు, సాగునీరు, రైతుబీమా, రైతుబంధు ఇచ్చి అన్నదాతలకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిలిచారని అన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు చూసి పార్టీలోకి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పక్షాల విష ప్రచారాన్ని తిప్పికొట్టండి

*- నాలుగేళ్లలో రూ. 25 కోట్లు లబ్దిదారులకు అందించాం -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర*





***సత్తుపల్లి, జూలై 31, ప్రభాతవార్త:***

దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని,అభివృద్ధి పథకాలు అందించే ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విష ప్రచారాన్ని చేయడాన్ని తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజలను కోరారు. సత్తుపల్లి ల క్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో సోమవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షత నియోజకవర్గ స్థాయిలోని 159 మంది లబ్దిదారులకు రూ. 87 లక్షల 24 వేల 500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లబ్ది దారులకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారమూల మరియు పట్టణ ప్రాంతాలలో సైతం నివశిస్తున్నటువంటి ప్రజలు వివిధ రకాల వ్యాధులు సోకి కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్య చేయించుకున్న దానిలో కొంత భాగం సీఎం సహాయ నిధి కింద ప్రభుత్వం ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తుందని ఆయన అన్నారు. ఈ పథకం కింద నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగేళ్ల కాలంలో 4 వేల 900 మంది వివిధ రకాల వ్యాధులు సోకి హాస్పిటల్‌లో వైద్యం చేయించుకున్న వారికి రూ. 24 కోట్ల 76 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందజేసి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అమలు చేసినటువంటి పథకాలు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఇంత పెద్ద మొత్తంలో అమలు కాలేదని, అయినప్పటికీ ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి చేస్తున్నప్పటికీ కూడా దుష్ప్రచారాలు చేస్తున్నారని, అటువంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, స త్తుపల్లి, పెనుబల్లి ఎంపిపీలు దొడ్డా హైమావతి శంకర్‌రావు, లక్కినేని అలేఖ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, అనీల్, రఘు, పలు మండలాల నుండి వచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కెసీఆర్‌కు ఉత్తరాలు



***సత్తుపల్లి, జూలై 31,ప్రభాతవార్త***

రాష్ట్రంలో జర్నలిస్టులు పని చేస్తున్నటువంటి అందరికీ ఇళ్లు మరియు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో జర్నలిస్టులు సీఎం కేసీఆర్‌కు టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని సోమవారం వినూత్న స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టుల సమస్యలను తీర్చడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపుతుందని ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ జర్నలిస్టుల యూనియన్ పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టింది. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలోని వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్‌లు నెరవేర్చాలని సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డుపై డిమాండ్‌లు రాసి డివిజన్ ప్రింట్ అండ్ ఎట్రక్టానిక్ మీడియా అధ్యక్షులు నిమ్మగడ్డ శ్రీకాంత్, కె. సతీష్‌ల ఆధ్వర్యంలో పోస్టాఫీస్ వద్ద ఉత్తరాలతో ఉద్యమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్ర, జిల్లా, జర్నలిస్టు నాయకులు ఎస్‌కె.ఖాదర్‌బాబా, బివి. రామారావు, తడికమళ్ల దేవాలు ఆరోపించారు. వర్కింగ్ జర్నలిస్టులుగా కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టును గుర్తించి ఇళ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, కార్పొరేట్ హాస్పిట్‌లో ఉచితవైద్యం అందేలా కేంద్ర ప్రభుత్వం చొరవతో జర్నలిస్టులకు ఉచిత రైల్వేపాస్‌లు ఇవ్వాలని, తదితర న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టు కార్డుల ఉద్యమానికి జర్నలిస్టుల పెడరేషన్ సంఘం నాయకులు చిన్ని బాలకృష్ణ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రామకృష్ణ, మున్నీర్;, రాంబాబు, కోట ఆశోక్, రాంబాబు, రాము, హేచ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సీఐగా మోహన్‌బాబు

***సత్తుపల్లి, జూలై 31, ప్రభాతవార్త:***



సత్తుపల్లి సీఐగా జె. మోహన్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ టి. కరుణాకర్ అశ్వారావుపేట బధిలీ కావడంతో ఆయన స్థానంలో మోహన్ బాబును నియమించారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన మోహన్‌బాబు మాట్లాడుతూ శాంతి, భధ్రతలు పరిరక్షించడంతో పాటు అసాంఘీక కార్యకలపాలు నివారిం చేందుకు చర్యలు తీసుకుంటానని, ప్రజలు కూడా సహకరించాలని అన్నారు. బాధ్యతలు స్వీకరించినసీఐకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లాడలో జర్నలిస్టుల పోస్టు కార్డు ఉద్యమం



***తల్లాడ, జులై 31, ప్రభాతవార్త***

తల్లాడలో ఐజేయూ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జర్నలీస్టులు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా తల్లాడ జర్నలిస్టులు పోస్టాఫీస్‌కు వెళ్ళి ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగేలా పోస్టు కార్డు ద్వారా ఉద్యయం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండి. బహదూర్, టికె. ప్రసన్నన్, దాసరి శ్రీను, కాసర్ల సురేందర్‌రెడ్డి, యం. అప్పిరెడ్డి, విజయ్, తాళ్ళూరి దర్గయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్‌లో సమస్యలు తెలుసుకున్న నాయకులు



***కల్లూరు, జులై 31, ప్రభాతవార్త***

కల్లూరు పట్టణంలో కాంగ్రెస్ మేనిఫెస్టో గడప గడపకు ప్రచారంలో భాగంగా 68 సంవత్సరాల ఓ వృద్దురాలు పెన్షన్ రావటం లేదని తనకు అవసరాలు తీర్చే వారు ఎవరూ లేదరని ఈ ప్రభుత్వంలో నాకు ఎటువంటి ఆసరా పథకం అందటం లేదని తన యొక్క ఆవేదనను పొంగులేటి శ్రీనివాసరెడ్డి బలపరిచిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్‌రెడ్డి, మాజీ డీసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబుకు విన్నవించుకుంది. రాబోయే రోజుల్లో మన పార్టీ అధికారంలోకి రాగానే కష్టాలను తీరుస్తామని వారు హామి ఇచ్చారు. అలాగే చేతివృత్తిదారులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## కొమరం భీం విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



***పెనుబల్లి, జులై 31, ప్రభాతవార్త***

మండల కేంద్రమైన పెనుబల్లి ఎంపిడిఓ కార్యాలయం ముందు నిర్మించబోయే కొమరం భీం విగ్రహ స్థలం వద్ద సోమవారం ఎంపిపి లక్కినేని అలేఖ్య భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసీ యువజన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సోడే రాంబాబు, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు కె. గంగాధర్, కె. బుచ్చయ్యలతో పాటు నాయకులు లక్కినేని వినీల్, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, కోటగిరి సుధాకర్‌బాబు, సర్పంచ్ తేజావత్ తావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, మండల కార్యదర్శి భూక్య ప్రసాద్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల కన్వీనర్ వంగా నిరంజన్ గౌడ్, ఉప సర్పంచ్ పానెం నాగేశ్వరరావు, తేళ్ళూరి నాగేశ్వరరావు, చంద్రశేఖర్, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన పెనుబల్లి జర్నలిస్ట్‌లు



***పెనుబల్లి, జులై 31, ప్రభాతవార్త***

జర్నలీస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వం జారీచేసిన హెల్త్ కార్డులు, అన్ని ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటయ్యేలా ఆదేశాలు జారీచేయాలని టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం పెనుబల్లిలోని పోస్టాఫీస్ కార్యాలయం వద్ద మండలంలో పనిచేసే జర్నలీస్టులందరూ సీఎం కేసీఆర్‌కు విన్నవించుకుంటూ ముఖ్యమంత్రి నివాసముండే ప్రగతిభవన్‌కు ఉత్తరాలను పంపించారు. ఈ కార్యక్రమంలో పులిచర్ల నాగ ప్రసాద్, పొదిల భాస్కరరావు, తెల్లగొర్ల జనార్ధన్, చెన్ను కృష్ణ, జోనెబోయిన శ్రీనివాసరావు, మిట్టపల్లి కిరణ్, ప్రకాష్, కృష్ణ, నరసింహారావు, ఎస్‌కె. బాజి, కిరణ్‌కుమార్, ఏ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో జర్నలిస్టుల పోస్ట్‌కార్డు ఉద్యమం



***కల్లూరు, జులై 31, ప్రభాతవార్త***

కల్లూరులోని విలేకరులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పోస్ట్ కార్డు ఉద్యమం చేశారు. ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, ఆరోగ్య భీమా, ప్రమాద భీమా, ఆరోగ్య కార్డులు తదితర తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రికి తపాల ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు వేము రాంబాబు, కాకిత రామారావు, రాథోడ్ శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## భద్రు హత్య కేసులో రాజీయత్నం?

### మూడు రోజులుగా ఇంటి వద్ద భద్రు మృతదేహం



**తిరుమలాయపాలెం, 31, ప్రభాతవార్త :**

భూ తగదాల నేపథ్యంలో ఇస్తావత్ భద్రుపై దాడి చేసి హత్య చేసిన నింధితులపై హత్య కేసును నమోదు చేశామన్న పోలీసులు ఇరువర్గాలతో రాజీ కుదిర్చే ప్రయత్నం చేస్తూ కేసును నీరుగారుస్తున్నారు. మండలంలోని మేకల తండా పంచాయితీ కుక్కలతండా గ్రామానికి చెందిన ఇస్లావత్ భద్రులో జూలై 23న అదే తండాకు చెందిన బోడా రవి, జైత్రాం, ప్రసాద్, పార్వతి, ఇస్లావత్ కిషన్, కమ్లీ, సేవ, దేవి, పవన్, బానోత్ శంకర్, భద్రు, హచ్చి, దూబ్లీ తదితరులు వ్యవసాయ భూమి విషయంలో గొడవపడి ఇనుప రాడ్లు, కర్రలు, రాళ్ళతో దాడి చేయగా భద్రు తీవ్రంగా గాయపడ్డారు. అడ్డువచ్చిన భద్రు కుటుంబ సభ్యులైన ఇస్లావత్ కవిత, బాలు, బుజ్జి, సుమన్, నరేష్, విజయ, వెంకన్నలపై కూడా దాడి చేయడంతో వారూ గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన భద్రును చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. భద్రు మరణించి మూడురోజులు గడుస్తున్నా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించకుండా ఆయన నివాసం ఎదుటే ఉంచి పోలీస్ స్టేషన్‌లో మంతనాలు జరుపుతున్నారని సమాచారం. మృతిని కుటుంబ సభ్యులు, బంధువులు రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపడతారని భావించిన పోలీసులు భద్రు ఇంటి వద్ద గొడవలు జరగకుండా బందో బస్తును ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఓ వైపు భద్రు అంత్యక్రియలు జరగక గ్రామస్తులు ఆవేదన చెందుతుండగా హత్యలో భాగస్వామ్యం ఉన్న నింధితులపై కేసులు నమోదు చేస్తే మళ్లీ పోలీసులే రాజీమార్గం చేయ టంలో అంతర్యమేమిటో ప్రజలకి అంతుచిక్కని ప్రశ్న...? తిరుమలా యపాలెం పోలీసుల తీరు ప్రజలకు అర్ధం కావట్లేదు. ఇప్ప టికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను ఇవ్వాలి



**కామేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికి సత్వరమే ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, సర్కారు దవాఖానాలతో పాటు, అన్ని కార్పొరేట్ వైద్యశాలల్లో ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు అనువ ఎతించే విధంగా హెల్త్ కార్డులను జారీ చేయాలని టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు తాతా శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుముల రమేష్, వైరా డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, సీనియర్ జర్నలిస్టులు కోటగిరి రాము, ఏపూరి లక్ష్మీనారాయణ,కేతిమల్ల సురేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం కామేపల్లిలో పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని విజయవంతంగా నిర్వహించారు.జర్నలిస్టులందరూ స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరుకొని ఈ మేరకు లిఖిత పూర్వకంగా పోస్ట్ కార్డులను సీఎం కేసీఆర్‌కు రాసి పోస్టు ద్వారా పంపించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు.తెలంగాణ వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని అందరూ భావించారని, రాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరగకుండా కృషి చేశారని తెలిపారు.అయితే ప్రభుత్వం ఏర్పాటై 9సంవత్సరాలు పూర్తి అయిన కూడా ఇంతవరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులను జారీ చేయకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించి సర్కారు చిత్తశుద్ధి చాటుకోవాలని కోరారు.లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ పోస్ట్ కార్డు ఉద్యమంలో సీనియర్ జర్నలిస్టులు చినుముల శ్రీనివాస్, రాయల బిక్షమయ్య, గుండ్ల సుధాకర్, మేకల మల్లికార్జున్‌రావు, బోడ మంగ్యాజీనాయక్, జర్పుల రమేష్, ఇనపనూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పై పోస్టుకార్డు ఉద్యమం



**నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**

టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి నందు గల పోస్టు ఆఫీసు వద్ద ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం జారీ చేసిన హెల్త్‌కార్డు కార్పొరేట్, ప్రయివేట్ హస్పిటల్స్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, కొత్త హెల్త్‌కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పోస్టుకార్డుల పై ఉత్తరాలు రాసి పోస్టుడబ్బాలో వేసారు.

## మానవ సమాజానికి మాయని మచ్చ మణిపూర్ ఘటన

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం మాధవిరెడ్డి

**తిరుమలాయపాలెం, 31, ప్రభాతవార్త :**



75ఏళ్ళ స్వాతంత్ర్య భారతంలో ఇంకా మహిళలపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని ఇటీవల కాలంలో మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడి మానవ సమాజానికి మాయని మచ్చగా ఏర్పడిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి పేర్కొన్నారు. 2జాతుల మధ్య ఏర్పడ్డ ఘర్షణ ఎన్నో యుద్ధంశాలకు వ్యక్తుల మరణాలకు మహిళలపై జరిగని అత్యంత కిరాతకమైన వ్యక్తుల ప్రవర్తన మహిళలను చిత్రహింసలకు గురిచేసిన సంఘటనలను మనము పత్రికలలో టీవీలలో సోషల్ మీడియాలో చూశాము. ఇలాంటి సంఘటనలు దేశానికి ఎంతో కళంకం తెచ్చాయని దీనికి బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ హోం శాఖ మంత్రి అమిత్ షా భాధ్యత వహించాలని 2నెలల నుండి జరుగుతున్న దాడిలో ఎంతో మంది బలి కాగా పోలీసులు ఏలాంటి చర్యలు తీసుకోవడం శోచనీయమని ఆమె అన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడిని ఆమె భర్త ఎంతో ఆవేదన వ్యక్తంతో మాట్లాడిన మాటలు ప్రజలందరి హృదయాలను కల్చివేశాయి. నేను కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నాను... పాకిస్తాన్ నుండి నా దేశాన్ని కాపాడాను కానీ నా భార్యను కాపాడలేకపోయానని అన్న మాటలు యావత్ దేశ ప్రజలను ఎంతో మనోవేదనకు గురి చేశాయి. రక్షించవల్సిన పోలీసులే రక్షణ కోసం మహిళలు వెళ్తే పోలీసులే ల్లరి మూకల వద్ద వదిలేసారని దీని అంతటికి కారణం పోలీసే అని ఆమె తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం చూస్తుందని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అందరం ఏకం కావాలని ఆమె పేర్కొన్నారు.

## కామేపల్లి పంచాయతీలో విద్యుత్ వెలుగులు అవసరమైనచోట వీధి దీపాలు ఏర్పాటు

**కామేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**




కామేపల్లి పంచాయితీలో అవసరమైనచోట వీధి దీపాలను అమర్చి విద్యుత్ వెలుగులను ప్రజలకు అందిస్తున్నట్లుసర్పంచ్ అజ్మీరా అర్జనా, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య,పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ సోమవారం తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా వీధీ దీపాలనుఏర్పాటు చేసి అంధకారంను తొలగించి విద్యుత్ వెలుగులను అందిస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరా వ్యవస్థను కూడా మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు.గతవారం కురిసిన భారీ వర్షాలకు గాలి దుమారానికి పంచాయితీలో చాలా ప్రాంతాల్లో వీధి దీపాలు దెబ్బతిన్నడం, పగిలి పోవడం జరిగిందన్నారు.వాటి స్థానంలో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల ఆవరణంలో,వీధుల్లో,గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దోమల నివారణకు ఫాగింగ్,సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా క్లోరినేషన్ పనులను నిర్వహించడం జరిగిందని వారు వెల్లడించారు.




## పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి



**నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన వరి, పత్తి తదితర పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతాంగం సరియైన వర్షాలు కురవక రెండు మూడు సార్లు విత్తనాలు విత్తినారని, అరకొరగా మొలకెత్తిన పంటలు వర్షం వలన విత్తనాలు, మొక్కలు మురిగి పోయాయని ఆయన చెప్పారు. వరదలలో దెబ్బతిన్న ఆహర ధాన్యాల పంటలకు ఎకరానికి రూ.10వేలు, వాణిజ్య పంటలకు రూ.20వేలు, మేటవేసిన, కోతకు గురైన భూములకు ఎకరానికి రూ.50వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. దళితబంధు, బిసి, మైనార్టీలకు రూ.లక్ష చొప్పున ఆర్ధిక సహాయం అందరికి ఇవ్వాలని ఆయన అన్నారు. అందరికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

**నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదల తాకిడికి నష్టపోయిన బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి నందు విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలతో అతలాకుతలం అవుతున్నా బాధితులను ముఖ్యమంత్రి కేసిఆర్ పరామర్శించేందుకు రాకపోవడం దారుణమని ఆయన అన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని, వరద బాధిత ప్రజలకు ఆరు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్‌షాక్‌కు గురై పాడిగేదె మృతి

**నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**

రాజారామ్‌పేట గ్రామంకు చెందిన రైతు కంటు వెంకటేశ్వరరావుకు చెందిన పాడిగేదె విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. మేత మేసేందుకు పాడిగేదె ఊరి బయట ఉన్న పొలాల వైపు వెళ్ళగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్థంభంకు సపోర్టుగా ఏర్పాటు చేసిన కరెంట్ వైరుకు విద్యుత్ సరఫరా జరగడంతో ఈ వైరును తగిలిన పాడిగేదె అక్కడిక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడిగేదె విలువ రూ.60వేలు ఉంటుదని అంచనా. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలననే తన పాడిగేదె మృతి చెందిందని బాధిత రైతు కంటు వెంకటేశ్వరరావు ఆవేదన చెందుతున్నారు. తనకు తగిన న్యాయం చేయాలని బాధిత రైతు కంటు వెంకటేశ్వరరావు సోమవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.



# ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

## సహాయక చర్యలను తనిఖీ చేసిన కలెక్టర్



ఖమ్మం, జూలై 31, ప్రభాతవార్త : మున్నేరు ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్నేరు ముంపు ప్రాంతం 35వ డివిజన్‌లోని మోతీనగర్‌లో పర్యటించి ముంపు సహాయక చర్యలను తనిఖీ చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ వరద ఏ మేరకు వచ్చింది...? ఏఏ నష్టం ఎంత మేర జరిగింది అడిగి తెలుసుకున్నారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఇంటింటి జ్వర సర్వే చేపట్టుటకు వచ్చింది...? లేనిది.... ? అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి సర్వే చేపట్టి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవాలని, నమూనాలు సేకరించి పరీక్షలు చేపట్టాలని అన్నారు. ముంపు ప్రాంతాల్లో ఇంటింటి సర్వేకు 21బృందాలు ఏర్పాటు చేసినట్లు, ఇప్పటి వరకు 3026 ఇండ్ల సర్వే చేపట్టి 10297మంది కవర్ చేసినట్లు, జ్వరం, దగ్గు, జలుబు, ఒంటినొప్పులు, గొంతునొప్పి, కండ్ల కలక తదితర లక్షణాలున్న 34మందిని గుర్తించి చికిత్స అందించినట్లు తెలిపారు. నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, దోమల నియంత్రణకై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థాలు, చెత్త కుప్పలు తొలగించాలని, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటిలో క్లోరిన్ మాత్రలు వేసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముంపు బాధితులకు ప్రభుత్వం ద్వారా అన్ని రకాల సహాయ చర్యల్ని చేపడతామన్నారు. ఈ నెల 25న భారీ వర్షంతో మున్నేరు పరిసర ప్రాంత వాసులను అప్రమత్తం చేసినట్లు పెరిగిన మున్నేరు ఉధృతి తగ్గడం, మళ్ళీ 26న రాత్రి చాలా వేగంగా మున్నేరు ప్రమాదకర స్థాయికి చేరినట్లు తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించినట్లు, కొన్ని చోట్ల భవనాలపై అంతస్తులలో ఉన్న వారు పునరావాస కేంద్రాలకు తరలుటకు సమ్మతించక పోవడం జరిగిందన్నారు. ఉధృతిని దృష్టిలో పెట్టుకొని 27న ఉదయం ఇలాంటి వారిని 70పై చిలుకు మందిని కాపాడడం జరిగిందన్నారు. విద్యుత్, నీటి సరఫరా పునరుద్దరణ జరిగిందని, రాబోయే 10రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇంటింటి పంపిణీ చేసినట్లు ఆయన అన్నారు. ముంపు బాధితులకు సహాయార్ధం దాతలు ముందుకు వస్తున్నారని, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారది రెడ్డి రూ. కోటి అందించాలని ఆయన తెలిపారు. 16ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వీటి సంఖ్య పెరగవచ్చని అన్నారు. దెబ్బతిన్న ఇండ్లు వస్తువుల అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. మున్నేరు బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా చేసి విక్రయిస్తే ఏమి తెలియని కొంత మంది మోసపోయి కొనుగోళ్ళు చేస్తున్నారన్నారు. బఫర్ జోన్ మార్కింగ్ చేసి క్రయ విక్రయాలు కట్టడాలు చేపట్టకుండా చర్యలు చెపట్టాలని అన్నారు. ఈ దిశగా రిజిస్ట్రేషన్, రెవిన్యూ, మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో సమావేశమై కార్యచరణ చేస్తామన్నారు. వరదలకు పూర్తిగా దెబ్బతిన్న ఇండ్ల స్థానంలో మళ్ళీ కడితే ముప్పు ఉంటుందని వీరికి 2పడకల ఇండ్లు ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ బి మాలతి, నగర పాలక సంస్థ ఉప కమీషనర్ మల్లీశ్వరి, వైద్యాధికారులు డా॥ సైదులు, డా॥ లోహిత, డా॥ శావ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పర్యటించిన మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంత్‌రావు

పాల్వంచ, జూలై 31 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం నాగారం వరద ధాటికి ధ్వంసమైన కిన్నెరసాని చెక్ డ్యాంను పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంత్‌రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణలు పరిశీలించారు. నాగారం వద్ద కిన్నెరసాని చెక్‌డ్యాంను రూ.13 కోట్ల వ్యయంతో నిర్మించి సంవత్సరం కాలం కాకముందే ఇలా వరద తాకిడికి కొట్టుకుపోవడం ప్రభుత్వ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమేనని అన్నారు. సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఈ నష్టాన్ని కాంట్రాక్టర్ చెల్లించాలని, చెక్‌డ్యాం నిర్మాణంలో ఉన్నప్పుడు నాసిరకంగా కడుతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణ, శ్రీనివాసరాజు, పాపారావు, నాగేశ్వరరావు, జలగంకృష్ణ పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



### - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులుపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచ వచ్చిన ప్రజల నుంచి సమస్యల వినతులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్ చేశారు. దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూధన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వరదలకు దెబ్బతిన్న పంటలు, పశువులు, ఇళ్లు, పిడుగుపాటు అంశాలపై సమగ్ర నివేదికలు అందజేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త: వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న పంటలు, పశువులు, ఇళ్లు, పిడుగుపాటు తదితర అంశాలపై సమగ్ర నివేదికలు అందజేయాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీలో అన్ని శాఖల జిల్లా అధికారులతో వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో 4 వంతెనలు దెబ్బతిన్నాయని వాటిలో తీవ్రంగా దెబ్బతిన్న 2 వంతెనల మరమ్మతులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సైడ్‌బర్మ్‌లు కొట్టుకుపోయిన రహదారులకు తక్షణమే మట్టినింపేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 97 రహదారులు మరమ్మతులకు గురికాగా 60 పనులు పూర్తి కాగా 30 పనులు పురోగతిలో ఉన్నాయని, 3 పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ సమాజం పూనుకుంటేనే విద్యారంగం అభివృద్ధి సాధిస్తుంది





### ప్రముఖ పత్రికా సంపాదకులు కె.రామచంద్రమూర్తి

కార్పొరేషన్, జులై 31 ప్రభాతవార్త: పూర్వ సమాజం పూనుకుంటేనే విద్యారంగం అభివృద్ధి సాధిస్తుందని ప్రముఖ పత్రిక సంపాదకులు కె.రామచంద్రమూర్తి అభిప్రాయపడ్డారు. సోమవారం ఇక్కడ గ్రాండ్ గాయత్రి హోటల్‌లో తల్లాడ ఉన్నత పాఠశాలలో 1973-74 సంవత్సరం 9, 10 తరగతులు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాల క్రితం తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, అంతేకాకుండా ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విద్యా బోధన చేశానని గుర్తు చేసుకున్నారు. తాను చదువుకున్న పాఠశాల, అదే విధంగా తను విద్యాబోధన చేసిన సమయంలో ఉన్న విద్యార్థులను 50 సంవత్సరాల తరువాత కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల అభ్యున్నతికి పూర్వ విద్యార్థులు చేయూతనందించాలన్నారు. అందరిని ఒకే చోటకు చేర్చిన ఆహ్వాన కమిటీని అభినందించారు. రామచంద్రమూర్తి వద్ద విద్యనభ్యసించిన అనేక మంది పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రామచంద్రమూర్తి జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చారని అటువంటి వ్యక్తి అక్కడే చదువుకొని, అక్కడే ఉపాధ్యాయుడిగా విద్యాబోధన చేయడం సార్ దగర తాము విద్యాబుద్దులు నేర్చుకున్నామని కొనియాడారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. గురువులు చిమ్మపూడి శ్రీరామమూర్తి, కె.శ్రీనివాసరావు, జి.సత్యనారాయణ, నారాయణరెడ్డి, దామోదం ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. పూర్వవిద్యార్థులు అనుమోలు బుద్దిసాగర్,బేబి శంకర్, ఎన్.సత్య నారాయణ, మంగపతిరావు, జి.సునంద, పునాటి పిచ్చయ్య, భాస్కరరావు, శంకరరావు, నంబూరి నాగేశ్వరరావు, పదవీ విరమణ చేసిన ప్రిన్సిపాల్ విలాసాగరం వెంకటరామారావు, అమృతరావు, దొబ్బల కృష్ణయ్య, తాటిపల్లి జగపతి, వడ్డెర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసశర్మ, నాగలత, కాపా జ్యోతి, నంబూరి లీలావతి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు రేషనలైజేషన్ ప్రక్రియపై ప్రతిపాదనలు అందజేయాలి: కలెక్టర్

కొత్తగూడెం, జూలై 31 - ప్రభాతవార్త: పోలింగ్ కేంద్రాలు రేషనలైజేషన్‌పై ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంబంధిత అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూలై 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 14 వేల దరఖాస్తులు వచ్చాయని, క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, ర్యాంపులు, మరుగుదొడ్లు, విద్యుత్ కనీస సౌకర్యాల ఫోటోలను భద్రపర్చాలని అన్నారు. గత ఏడాది జనవరి 5 నుంచి ఈ ఏడాది జనవరి 5వ తేదీ వరకు తొలగించిన ఓటరు జాబితా విచారణకు నియమించిన ప్రత్యేక టీములు క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూధన్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.